




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 119 | ది. 9-7-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 119 | Date : 9-7-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## 9న క్యాబినెట్ సమావేశం

**అమరావతి,జూలై 8 (వార్తాప్రభ) :** రేపు ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది.రాజధానిలో 20, 494 ఎకరాల భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్న కేబినెట్.. 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలపనున్న కేబినెట్.. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి సంస్థల పునర్విభజనపై చర్చ.. కొత్తగా రెండు పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ఆమోదం ఉండవచ్చు.

# జలాలే మన సంపద..

- నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా
- జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం
- రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా...ఆయన ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం
- సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగురాష్ట్రాలు వాడుకుంటే సస్యశ్యామలం
- భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం
- సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం
- రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్
- హామీలన్నీ అమలు చేస్తున్నాం...అభివృద్ధికి కులం, మతం ఆటంకిగా మారకూడదు
- నీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

### కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం...గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల






**శ్రీశైలం, జూలై 8 (వార్తాప్రభ) :** 'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసర మైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికం గా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైల ంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

**నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది..** 'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టు ను చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలిసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు..** 'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడు కున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీరు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్ల గా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న,రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మా రుతుం దని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చే యొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

**మరో వారంలో జీడిపల్లికి నీళ్లు..** 'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీ యే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు.

**రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి..** 'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వా త కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభ జన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు.

**పోలవరం వల్లే సీమకు నీళ్లు..** '2027 నాటికి పోలవరం పూర్తవు తుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా... గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి.

## తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయండి

- దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటా పెంచండి..
- కేంద్ర మంత్రి నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**ఢిల్లీ,జూలై 8 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగమైన శాఖలన్నీ నాకే ఇచ్చారు.. మంత్రి వాకాటి శ్రీహరి ఆవేదన!



**హైదరాబాద్, జూలై 8 (వార్తాప్రభ) :** ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినా..తెలంగాణలో దాదాపు పదేళ్లు అధికారం అందుకోలేకపోయింది కాంగ్రెస్ పార్టీ. అలాంటి ఏడాదిన్నర కిందట జరిగిన ఎన్నికల్లో విజయదుందుభి మోగించింది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, అప్పటినుంచి మంత్రివర్గ విస్తరణ లేదు. ఇప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి వంటి కీలక జిల్లాలకు, నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవులు దక్కనేలేదు. ఆదిలాబాద్ జిల్లాకు ఎట్టకేలకు ఇటీవలి విస్తరణలో చోటు లభించింది. కాగా, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన రేవంత్ ముఖ్యమంత్రిగా ఉండగా.. అదే జిల్లా నుంచి జూపల్లి కృష్ణారావు మంత్రి పదవి పొందారు. తాజా విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే అయిన వాకిటి శ్రీహరికీ అమాత్య యోగం దక్కింది.శ్రీహరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అయినప్పటికీ ఆయన మంత్రి పదవి పొందారు. వాస్తవానికి శ్రీహరి క్యాబినెట్‌లో చోటు ఖాయమని మొదటి నుంచి రేవంత్ చెబుతున్నారు. ఈ మాటను నిలబెట్టుకుంటూ చోటు కల్పించారు. ఆయనకు పశు సంవర్ధక, మత్స్యశాఖ, యువజన సర్వీసుల పోర్ట్‌ఫోలియో ఇచ్చారు. కానీ, తనకు కేటాయించిన ఈ శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అంత సంతృప్తిగా ఉన్నట్లు లేరు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పారు. పదేళ్లలో (బీఆర్ఎస్ హయాంలో) ఆగం అయిన శాఖలను తనకు ఇచ్చారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీహరికి ఐదు శాఖలు ఇవ్వగా అన్నీ ఇలానే ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇది అదృష్టమో, దురదృష్టమో తెలియదని పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖ గందరగోళం.. గొర్రెలు, బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలని అని అన్నారు. యువజన సర్వీసులు ఇస్తే ఏం చేసుకోవాలి? అని పేర్కొన్నారు. శ్రీహరి ఉద్దేశం తనకు వచ్చిన శాఖలు వివాదాలు ఉన్నవి, ఉపయోగం లేనివి అన్నట్లు ఉంది. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్దేశిస్తూ.. పొన్నం అన్ననే న్యాయం చెప్పాలని కూడా కోరారు. బీఆర్ఎస్ హయాంలో పశు సంవర్ధక శాఖలో గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. గొర్రెల పెంపకం పథకంపై పెద్దెత్తున విమర్శలు వచ్చాయి. మత్స్య శాఖలో చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమం చేపట్టినా అదీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు తావిచ్చింది. యువజన శాఖ పనితీరు కూడా సరిగా లేదనేవారు. కాగా, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్-మత్స్యశాఖ, క్రీడా-యువజన శాఖలను చూస్తున్న శ్రీహరి అందుకనే తన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ ప్రాధామ్యాల ప్రకారం యువజన శాఖ మంచిదే. సీఎం రేవంత్ యంగ్ ఇండియా స్పోర్ట్స్ స్కూల్స్‌తో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. మరి మంత్రి శ్రీహరి ఆవేదన ముమ్ముందు చల్లారుతుందేమో చూద్దాం.

## జగన్ కు చిత్తూరు పోలీసుల షాక్..! 500 దాటితే రౌడీ షీట్..!



**చిత్తూరు,జూలై 8 (వార్తాప్రభ) :** ఏ.పీ.లోని రాయలసీమ జిల్లాల్లో తోతాపురి రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఆరోపిస్తూ వారిని పరామర్శించేందుకు రేపు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనకు వెళ్లేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ టూర్ విషయంలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ చిత్తూరు టూర్ ను ప్రభుత్వంతో పాటు విపక్ష వైసీపీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ తరుణంలో జిల్లా ఎస్పీ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. రేపు బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ టూర్ కు వస్తున్న వైఎస్ జగన్ తనతో పాటు కేవలం 500 మందిని మాత్రమే అక్కడికి తీసుకెళ్లాలని పోలీసులు ఆంక్షలు విధించారు. మార్కెట్ యార్డ్ లోకి 500 మందిని మాత్రమే అనుమతిస్తామని ఇప్పటికే తేల్చిచెప్పేశారు. అలాగే జగన్ కాన్వాయ్ లో ఉండాల్సిన వాహనాలపై కూడా ముందస్తు ఆంక్షలు విధించారు. అయినా ఈ ఆంక్షల్ని ఉల్లంఘించి జగన్ భారీగా జన సమీకరణ చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రేపటి జగన్ టూర్ లో 500 మంది కంటే ఎక్కువ వచ్చిన వారిపై రౌడీ షీట్ తెరుస్తామని ఎస్పీ సుమిత్ కుమార్ హెచ్చరించారు.వాస్తవానికి జగన్ చిత్తూరు టూర్ ప్లాన్ చేసిన తర్వాత పోలీసుల్ని వైసీపీ నేతలు అనుమతి కోరారు. జగన్ టూర్ కు తగిన భద్రత కల్పించాలని కూడా కోరారు. అలాగే హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నారు. అయితే జగన్ టూర్ కు 10 వేల మంది వరకూ వచ్చే అవకాశం ఉందని వైసీపీ నేతలు పోలీసులకు తెలిపారు. దీన్ని బట్టి భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వినతిని పరిశీలించిన పోలీసులు చివరికి కేవలం 500 మందికే బంగారు పాళ్యం మార్కెట్ యార్డ్ లోకి అనుమతిస్తామని తేల్చిచెప్పేశారు. దానికి అంగీకరిస్తేనే అనుమతి ఇస్తామన్నారు. దీంతో చేసేది లేక వైసీపీ నేతలు సరేనన్నారు. అయితే చివరి నిమిషంలో అభిమానుల పేరుతో భారీగా జనసమీకరణ చేసే అవకాశం ఉండటంతో ఇలా ఎస్పీ రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

## ఇడుపులపాయలో తండ్రి సమాధికి జగన్ నివాళి..

**ఇడుపులపాయ,జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ తన తండ్రికి నివాళులర్పించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఉదయం వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్న జగన్, తన తండ్రి సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ తల్లి విజయమ్మ కూడా పాలుపంచుకున్నారు. ప్రార్థనల అనంతరం జగన్ తన తల్లిని ఆప్యాయంగా పలకరించగా, ఆమె కుమారుడిని ఆశీర్వదించారు.

## ఆంధ్రప్రదేశ్ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి

### -ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ తో మంత్రి లోకేష్ భేటీ!



**బెంగుళూరు,జూలై 8 (వార్తాప్రభ) :** శరవేగంగా అభివృద్ధి చెందు తున్న ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబ డులు పెట్టాలని ప్రెస్టేజ్ గ్రూపు ప్రతినిధులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జాయాద్ నోమాన్ లతో మంత్రి లోకేష్ బెంగుళూరులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది, సుమారు రూ.65వేల కోట్ల రూపాయలతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో విశాఖపట్నం ఐటి హబ్ గా మారుతోంది. రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్, గ్రీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నాయి. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో వివిధ సంస్థలు 9.5లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.


## దేవదాయ ధర్మదాయ శాఖ
## శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, గుడివాడ

### షాపుల టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానమునకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 9-7-2025 బుధవారం సాయంత్రం 3:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద కార్య నిర్వహణాధికారి గారిచే లీజుకు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపునెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | హామీ |
|---|---|---|---|---|
| 1) | 7/126 | 19 x 12 | 10,000/- | హెచ్చు పాటదారుడు పాట అయిన అనంతరం 6 నెలల అద్దెను అడ్వాన్స్‌గా చెల్లించవలెను. రూ. 1,00,000/- విలువ గల ఆస్తిని హామీగా ఇవ్వవలెను. |
| 2) | 7/128 | 10.9 x 6 | 10,000/- | |
| 3) | 7/139 | 10.9 x 6 | 10,000/- | |
| 4) | 7/141 | 10.9 x 5.6 | 10,000/- | |
| 5) | 7/142 | 10.9 x 5 | 10,000/- | |
| 6) | 7/144 | 12 x 8 | 10,000/- | |
| 7) | 7/147 | 12 x 8 | 10,000/- | |

### కొన్ని ముఖ్యమైన షరతులు

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలం పాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చుపాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తుపదార్థాములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతో పాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6నెలల అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దు పరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాల పరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగ వేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పని చేయు దినములలో సంప్రదించవలెను.

గుడివాడ
26-6-2025

ఇట్లు
సం॥ కె.వి. గోపాలరావు,
కార్యనిర్వహణాధికారి



### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, మెయిన్ బజారు, ఐరన్ సెంటర్ సిఎల్‌కె మాన్షన్, 2వ ఫ్లోర్, డోరు నెం.11-25-234బి కాపురస్తుడు చందూరి లక్ష్మీకాంతారావు గారి కుమారుడు చందూరి వెంకట అరుణ్‌కుమార్ అను నేను విజయవాడలో ది.28-05-2013న జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.ఎల్2209235 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌తో ఉన్నటువంటి ఫైల్, ఇంటి సామానులను వన్‌టౌన్ జెండాచెట్టు రోడ్డు నుండి ఇప్పుడున్న ఇంటికి మారే సందర్భములో పోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాస్‌పోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9848354848

# కోడూరులో ముమ్మరంగా ప్రజారోగ్య పారిశుద్ధ్య పనులు





**జి.కొండూరు,జూలై 8 (వార్తాప్రభ) :** మండలంలోని కోడూరు గ్రామం లో ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ వంగూరి ప్రసాద్ ఆధ్వర్యం లో గ్రామ పంచాయితీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ముమ్మరంగా ప్రజారోగ్య పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. గ్రామ శివారు ఏరియాలో ట్రాక్టర్ డోజర్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారులకు రెండు వైపులా చెత్త చెదారాన్ని తొలగించారు.అలాగే గ్రామంలోని పలు వీధులలో డ్రైనేజీలలో చెత్తను,మురుగు తొలగిస్తున్నారు.రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రతి ఇంటి నుంచి తడి చెత్త -పొడి చెత్తను పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తు న్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడమే వై.యస్.ఆర్ ఆశయం-కాంగ్రెస్ పార్టీ నాయకులు

● మైలవరంలో ఘనంగా వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** రాహుల్ గాంధీ ని దేశ ప్రధాని గా చూడాలన్నదే మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయమని, ఆయన ఆశయ సాధన కోసం పని చేద్దామని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మైలవరం పట్టణంలోని మూడు బొమ్మల సెంటర్ నందు వైయస్ఆర్ 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించినారు.అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు.ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ళు వంటి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించినటువంటి గొప్ప నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ, బ్లాక్ 1 అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్, బీసీ సెల్ నాయకులు మసనం సుధాకర్, పట్టణ అధ్యక్షులు అన్నవరపు దుర్గారావు, మండల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు కొత్తగుండ్ల ఆంజనేయులు వైయస్సార్ అభిమాని



తొమ్మండ్రు సాంబయ్య సీనియర్ నాయకులు బండి చంటి (పొందుగుల), అడ్డగిరి ముసలయ్య, శీలం వెంకటరెడ్డి, పసుపులేటి శ్రీను పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 10న గురుపౌర్ణమి వేడుకలు..





**విజయవాడ,జూలై 8 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మ రాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞిక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

# పేద ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు వైయస్సార్ - నల్లగట్ల స్వామి దాస్



**తిరువూరు,జూలై 8 (వార్తాప్రభ) :** తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జనహృదయనేత పేద ప్రజల గుండె చప్పుడు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాసు గారు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకులు కట్ చేసి వైయస్సార్ జయంతి శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు పట్టణంలో ఉన్న వైఎస్ విగ్రహాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వెళ్లి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారుఅనంతరం స్వామి దాసు గారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి సారి మొదటి సంతకం రైతులకు ఉచిత విద్యుత్తు బిల్లుపై సంతకం పెట్టాడు రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలని రైతుల కొరకు జల యజ్ఞం మొదలుపెట్టి ఎప్పటినుండో మూలపడ్డ పోలవరం ప్రాజెక్టు దుమ్ము దులిపి పనులు మొదలు పెట్టాడు ఆయన అడుగుజాడల్లో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలించి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్నాడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టు పనులు పరిగెత్తించాడు కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల కొరకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టింది లేదు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలను కొనసాగించేలాగా మనందరం సాగాలని స్వామి దాస్ వెల్లడించారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు



**తిరువూరు,జూలై 8 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించి ఘనంగా ఘనంగా నిర్వహించారు తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగాఎంపీగా, ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించడమే కాకుండా భారత దేశంలో రెండుసార్లు కాంగ్రెస్ నేతృత్వంలోనే యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించినారని, ఆయన అభివృద్ధి, సమక్షేమం పథకాలను సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లినారని, అదేవిధంగా ఆరోగ్యశ్రీ 108, 104,ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు తో పాటుగా పోలవరం పులిచింతల మొదలగు నీటిపారుదల ప్రాజెక్టుల ఎడల ఆయన అపర భగీరధుని గా ముందుకు తీసుకొని వెళ్లటము లో ఆయన కృషి ఎనలేనిదని కొనియాడినారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి,రాష్ట్రానికి,దేశానికి తీరనిలోటని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు, తిరువూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీవన్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్,రాష్ట్ర బి.సి.సెల్.నాయకులు గంజా కృష్ణమోహన్మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మనేని శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కడియాల నాగేశ్వరరావు, కె. ఎల్.రావు, గంధం శ్రీనివాసరావు,పర్వతం.రామారావు, ఇజ్జాడ జగన్నాథం,చావల. రంగయ్య,డేవిడ్, యద్దనపూడి రాములు తదితరులు పాల్గొనినారు

# ప్రభుత్వ విప్ బొండా ఉమా కి టి ఎన్ టి యు సి నేత గరిమెల్ల వినతిపత్రం అందచేత....

**విజయవాడ సెంట్రల్,జూలై 8 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కార్మికుల కోసం మ్యానిఫెస్టో లో చెప్పిన విధంగా జి ఓ నెంబర్ 21-31 ని సవరణ తో పాటు డీజిల్, పెట్రోల్, ధరలు తగ్గిస్తామని, డ్రైవర్లకు అసంఘటిత. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, గ్రీన్ టాక్స్ రద్దు చేస్తామని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గిస్తామని, చంద్రన్న భీమా పాలసి . తీసుకువచ్చి 5లక్షలు వున్న పాలసీని, 10లక్షలకు పెంచుతామని. డ్రైవర్ల కుటుంబాలకు 25లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామనే హామీ ఇచ్చి వున్నారు. కావున వాటిని త్వరిత్తగతిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామనీ టీఎన్టీయూసీ నేత గరిమెళ్ళ చిన్న కోరారు. అలాగే డ్రైవర్లకు ఈ ఎస్ ఐ కల్పించాలని తెలుగుదేశం (కూటమి )ప్రభుత్వం అధికారం లోకి రాగానే డ్రైవర్లకు 15000వేల రూపాయలు హార్దిక సహాయం చేస్తాం అన్న హామీనికూడా అమలుచేయాలని గరిమెళ్ళ కోరారు.తమ యందు దయవుంచి మా పై సమస్యలను పరిష్కరించగలరని సెంట్రల్ నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు గరిమెళ్ల సదాశివ వెంకట వరప్రసాదరావు (గరిమెళ్ల చిన్నా )



టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, టి. ఎన్ టి.యు. సి. అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా, ప్రధాన కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం,టి.ఎన్.టి.యు.సి. నాయకులు ముని అప్పలస్వామి, పి శివయ్య, మద్దుల కాశీవిశ్వనాథ్, గద్దల రాజేష్, దండూరి శ్రీను, సుబ్బు,ఎన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వైసిపి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి



**విస్సన్నపేట ,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పట్టణ వైసిపి అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు ఆధ్వర్యంలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి జననేత వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలదండలు వేసి కేకు కట్ చేశారు. పేద కుటుంబాలకు వస్త్రాలు అందించారు. గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరావు దంపతులు, వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ గద్దల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముంగా జయరాజు, పల్లెపాం లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ భూక్యారాణి, కోప్షన్ నెంబర్ దస్తగిరి తిరువూరు ఏఎంసి మాజీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, సహకార సంఘ మాజీ డైరెక్టర్ రెడ్డి ముత్యాలు, బీసీ నాయకులు సానం నాగేంద్రరావు, ఎల్ పవన్, సతీష్ కాపు నాయకులు వై నాంచారయ్య, రామవరపు శ్రీను, దుర్గ నందమూరి సుబ్బారావు, ముస్లిం నాయకులు బాజీ, కరీమా పార్టీ సీనియర్ నాయకులు జయకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాలలో పండ్ల తోటల పెంపకం కార్యక్రమానికి శ్రీకారం



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాలలో పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఇంట జననేత జయంతి సంబరాలు



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ జననేత ఆరోగ్యశ్రీ ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి ఉత్సవ మహోత్సవ సంబరాలను భారీ ఎత్తున నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. మహా జననేత అభివృద్ధి ప్రదాత అవిశ్రాంత ప్రజా సేవకులు వైయస్ రాజశేఖర రెడ్డి జన రంజక పాలనకు నిలువెత్తు నిదర్శనం అని సర్వత్రా తెలిసిందేనని ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గా ఆయన సేవలు మరువలేని మనోహరమైనవని అజరామరణమని ఆయన సువర్ణ పాలనలో నభూతో నభవిష్యతి అన్న చందంగా మనమందరం వాస్వాదించామన్నారు. తండ్రిని మించిన తనయుడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డి నవరత్న పథకాలు గ్రామ వాలంటరీ వ్యవస్థ ద్వారా సూర్యోదయానికి ముందే వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత డప్పు కళాకారులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు పింఛన్ అందిస్తామని ఎన్నికల వాగ్దానంలో చెప్పిన విధంగా మాట తప్పని మడిమతిప్పని నైజంతో ఇస్తానన్న వాటితో పాటు మరెన్నో పథకాలను అందించిన మన జగనన్నది మాత్రమేనని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తమ పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజా సంక్షేమమే విధానంగా ప్రభుత్వ నడవాలని అనేక సంక్షేమ పథకాలు చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో సువర్ణాక్షరాలతో లిఖించబడినట్లు గా తండ్రి అడుగుజాడలలో నడుస్తున్న కొడుకుగా తాము పనిచేశామంటేనే తమకు ఓట్లు వేయండి అని ప్రజలలోకి వెళ్లి ధైర్యంగా అడిగిన వన్ మ్యాన్ ఆర్మీ మన జగనన్న మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రకాష్ ఆలీ గంగరాజు పలగాని శీను, శీలం శ్రీను కాలేషా,రవి రామకృష్ణ, వెంగళ దుర్గాప్రసాద్ తదితరులు నివాళులర్పించారు.

# ఎండపల్లి గ్రామంలో ప్రారంభమైన టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం...



**కృత్తివెన్ను,జూలై 8 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలోని ఎండపల్లి 196 పోలింగ్ బూత్ లో మంగళవారం నుంచి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బుల్లెట్ శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ కూనసాని చిన్నా, సుంకర బాబురావు, గుమ్మల సాయి,పిన్నింటి గంటయ్య, చింత నరేష్,ముత్యాల తాతయ్య, చిటికినేని శ్రీను,పాల్గొన్నారు.

# జల యజ్ఞం ప్రదాత



**తిరువూరు,జూలై 8 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం మల్లెల గ్రామంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి జలయజ్ఞ ప్రదాత రైతుల కొరకు పేదవారి కొరకు అహర్నిశలు శ్రమించిన ప్రజా నాయకుడు రూపాయి డాక్టర్ స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొండ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వైయస్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు కేకు కట్ చేసి ఒకరికొకరు కేకు తినిపించుకొని వైఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

# చంద్రబాబు దూర దృష్టికి నిదర్శనమే పట్టిసీమ

● రంగన్నగూడెంలో పట్టిసీమ గోదావరి జలాలకు ఘనంగా జలహారతి

**హనుమాన్ జంక్షన్,జూలై 8 (వార్తాప్రభ) :** కృష్ణాడెల్టా లోని లక్షల ఎకరాలకు సకాలంలో సాగునీరు అందించేందుకు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో ఈనెల మూడో తారీఖున పట్టిసీమ పంపు హౌస్ దగ్గర వదిలిన గోదావరి జలాలు ఈరోజు ఉదయం కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కుడి ప్రధాన కాలువ కి.మీ. 130 దగ్గరకు వచ్చిన నేపథ్యంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి వేద పండితులతో శాస్త్రయుక్తంగా



పూజా కార్యక్రమాలు నిర్వహించి పైనుంచి వస్తున్న గోదావరి తల్లికి పూలు,పసుపు, కుంకుమ జల్లి ఘనంగా జలహారతి సమర్పించారు.

# శాకాంబరీ అలంకారంలో పెరికీడు గ్రామదేవత గంగానమ్మతల్లి



**హనుమాన్ జంక్షన్,జూలై 8 (వార్తాప్రభ) :** పెరికీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ ( గంగాభికా) వారి దేవస్థానం లో మంగళవారం ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి శాకాంబరీదేవి గా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధర్మకర్త పుట్టి కోటేశ్వరరావు దంపతులు గంగానమ్మ తల్లి పరివార దేవతలు శ్రీ గణపతి, శ్రీ కుమారస్వామి, శ్రీ కాలభైరవ స్వామి, శ్రీ పోతురాజు స్వామి లకు అర్చనలు పూజలు చేశారు.అర్చకులు మహేష్ ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్కా బాబు, నండూరి సత్య వేంకటేశ్వర శర్మ, పుట్టి రాంబాబు, జెట్టి శీతమ్మ, ఎం. వేణు తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వీరవల్లి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జూలై 8 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు బాపులపాడు మండలం వీరవల్లి ఆర్పిహెచ్ కాలనీలో పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవాసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి రత్న సుధాకర్, కోడేబోయిన బాబి, వెలగపూడి మరియన్న, దూసరి రంగమ్మ, అల్లాడ దయాశీలా, బొడ్డు ప్రేమ్ చంద్, కోమ్మిన కోటేశ్వరరావు తదితర కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థికి 7,500. ఆర్థిక సహాయం అందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



**హనుమాన్ జంక్షన్, జూలై 8 (వార్తాప్రభ) :** మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే పాలిటెక్నిక్ విద్యార్థికి 7,500, రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. తాళ్లమూడి నివాసి గుడివాడ పాలిటెక్నిక్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న మహమ్మద్ ఖాదర్ వలీ అనే విద్యార్థికి మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో 7,500 రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. గత రెండు సంవత్సరములు కూడా ఈ విద్యార్థికి 5,000, రూపాయలు చొప్పున ఆర్థిక సహకారం అందించినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాణాల నరసింహారావు, పాబోలు గణేష్ బాబు,వేగిరెడ్డి సూర్యనారాయణ, వీరమాచినేని నాగయ్య, కొట్నాని రామచద్రారావు, పి వి చలం, కూరెళ్ళ సుబ్బాచారి, చేక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆధార్ ప్రత్యేక కౌంటర్ పెట్టించండి

**టీయూడబ్ల్యూజే ఐజేయు విజ్ఞప్తి.**
**హామీ ఇచ్చిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కలెక్టరేట్,ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్యాంప్ లో జర్నలిస్టుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం నాడు డియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆధార్ ఈడీఎం సైదేశ్ కు ఆదేశాలు ఇచ్చారు అదనపు కలెక్టర్. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ఈ మెగా క్యాంపు అనంతరం త్వరలోనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసి తేదీలు తెలియజేస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామాన్య ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఈ మెగా ఆధార్ సవరణల కేంద్రంలో ఇబ్బంది పడకుండా జర్నలిస్టులందరి కోసం ఏర్పాటు చేసే తేదీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిష్టాత్మక దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన ఆధార్ సవరణల మెగా క్యాంప్ జూలై 9,10, వ తేదీలలో జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ యంతి వేడుకలు.

**నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా కొల్హాపూర్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి, మేఘా రెడ్డి కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లెక్సీలు కడుతూ కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**కూకట్ పల్లి,జూలై 8(వార్తాప్రభ):**భాగ్యనగర్ కాలనీ కమాన్ కు ఫ్లెక్సీ కడుతున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు పైనున్న హై టెన్షన్ లైన్ వైర్లు తగిలి విద్యుతాఘాతం తో జాని(32) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల, జూలై 8(వార్తాప్రభ):**మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆన్నారు.మంగళవారం జిల్లాలోని వెల్గటూర్ మండలంలోని చేగ్యాం గ్రామంలో డిఆర్డీఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాస్ ప్లాంటేషన్ వన మహోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేగ్యాం గ్రామ పంచాయతీ లోని రైతు వేదిక దగ్గర దాదాపు 10 ఎకరాల స్థలంలో మాస్ ప్లాంటేషన్ విద్యార్థులు ,గ్రామ ప్రజలు, అధికారులు అందరూ పాల్గొని ఒక్కొక్కరూ ఒక మొక్క నాటారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 47 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి ఒక శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక చేసుకుని జూలై 30 వరకు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డు, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

# జీవాలకు ఉచిత మందుల పంపిణీ...





**పెద్దపల్లి, జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జూలపల్లి మండల కేంద్రంలోని కుర్మపల్లి నందు యాదవ చారిటబుల్ ట్రస్ట్ – పెద్దపల్లి ఆధ్వర్యంలో జీవాలకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా విచ్చేసిన పశుసంవర్ధక శాఖ జిల్లా పశు వైద్యాధికారి బి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పశువైద్యాధికారి బి శంకర్ మాట్లాడుతూ నోరులేని జీవాలకు ఉచిత మందుల శిబిరం పెట్టి వాటికి మందులు అందించడం గొప్ప విషయమని జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు ట్రస్ట్ చేపట్టి ప్రజల మన్నలను పొందాలని పశు వైద్యంకు సంబంధించి ఎలాంటి అవసరం ఉన్న మమ్మల్ని సంప్రదించాలని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు పొట్టాల మల్లేశం కురుమ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ లు మాట్లాడుతూ.,గత ఎనిమిది సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఈ సంవత్సరం నుండి నోరులేని జీవాలకు కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మొట్టమొదటి వైద్య శిబిరాన్ని జూలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని ఇలాగే జిల్లాలోని అన్ని ప్రాంతాలలో వైద్య శిబిరాలను ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టుతామని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మా ట్రస్టు కార్యక్రమాలు ఉంటాయని అన్ని వర్గాల ప్రజలు ట్రస్టు సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జూలపల్లి మండల పశువైద్యాధికారి అజారుద్దీన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల రామ్మూర్తి యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు దాడి కొమురయ్య, గ్రామ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, గుంటి వెంకటి, కోర శీను మారం మల్లయ్య, ప్రశాంత్, చందు, కొమ్మ పర్వతాలు, గుంటి రాజయ్య, బోగొండ బాలయ్య,బత్తిని లక్ష్మణ్ యాదవ్ బండారి ఐలయ్య, బండారి గాలిబు, మారం విజయ్, మల్లెత్తుల చంద్రయ్య, పొలగాని రాజు, ఆవుల సతీష్, కొమ్మ మహేష్, గుంటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ కోసం పనిచేద్దాం!!

● కార్మికులు ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి ● నష్టాలు తీసుకువచ్చే ఆలోచనను విరమించుకోండి ● 9 డిమాండ్లు సంస్థ పరిధిలో లేనివి ● ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 8 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి మనుగడ కోసం కార్మికులం, అధికారులం అందరం కలిసి పనిచేద్దాం అని ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జీఎం కార్యాలయంలో అధికారులతో కలిసి 9వ తేదీన కార్మిక సంఘాలు ఇచ్చిన ఒకరోజు సమ్మె విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం కార్మికులను కార్మిక సంఘాలు ఇచ్చిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండాలి అని కోరారు. కంపెనీకి నష్టాలు తీసుకువచ్చే ఆలోచనను విరమించుకోండి అని తెలిపారు. సమ్మె నోటీసులో పేర్కొన్న 9 డిమాండ్లు సంస్థ పరిధిలో లేనివి అని స్పష్టం చేశారు.

# పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి చేస్తున్న సేవ అభినందనీయం

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,జులై 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.ఖజాగుడ గ్రామానికి చెందిన కోమరగొని శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేష్ గౌడ్ మరియు మనవడు అఖిల్ గౌడ్ పాఠశాలకు బల్లలు,ఆఫీస్ టేబుల్ అందజేయడం జరిగింది. కీర్తిశేషులు శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్ అఖిల్ గౌడ్ మరియు స్థానిక నేతలు, నాయకులు కార్యకర్తలు తో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాలకు బల్లలు, టేబుల్ అందజేసిన అఖిల్ గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకోవడం జరిగిందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్న ఆలోచన నిజంగా ప్రశంసనీయమైనది అన్నారు.తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజ సేవలో ముందుంటున్న వెంకటేష్ గౌడ్,తండ్రికి తగిన తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు.తదనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.బాగా చదివి తల్లిదండ్రుల,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని,ఉన్నత స్థానాలకు ఎదగాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు డొనేట్ చేయడానికి దాతలు ముందుకు వస్తే,తాను సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రథమ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,శ్యామలా,ఉపాధ్యాయులు నరహరి,శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, సుధాకర్,అరుణ్,కిషోర్,నవీన్, ప్రభాకర్,సత్తయ్య,పవిత్రమ్మ, నిర్మలమ్మ,యాదయ్య,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వేడుకలు





**కూకట్ పల్లి,జూలై(8వార్తాప్రభ):**కే. పీ. హెచ్. బీ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ నందు కూకట్ పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు శేరి సతీష్ రెడ్డి బండిమధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్.రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కూకట్ పల్లి నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్,బండి రమేష్ టీ.పీ.సి.సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల దేశాల్, పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి,నాగిరెడ్డి, సంజీవరావు, యాదగిరి,మేకల మైకేల్,కొండల్ రెడ్డి, అశోక్ ముదిరాజ్,సునీల్ యాదవ్,అస్మత్ బై, పులి శివ గౌడ్,బచ్చు రాజేశ్వరరావు,గంధం రాజు,బచ్చు మల్ళీ, గోవింద్ గౌడ్, అలీ,శంకర్, రేష్మ, సంధ్య,డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్,కృష్ణ రాజ్ పుత్,సతీష్ గౌడ్, జెర్రిపాటి రాజు,చిటకూరు కృష్ణ,మహమ్మద్, మస్తాన్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, మల్లికార్జున్ యాదవ్,మధు గౌడ్, మేకల రమేష్, బాలరాజు, ప్రసన్నకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, ఫణింద్ర కుమార్, అరుణ్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, మారుతి, లక్ష్మి, కూకట్ పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, టెంపుల్ కమిటీ మెంబెర్స్,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# నకిలీ పత్రాలలో సృష్టించి మోసం...ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు అరెస్టు-డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

**ఆదిలాబాద్ జులై 08 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** జిల్లాలో రెవెన్యూ అధికారులు కేటాయించినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి ప్లాటును విక్రయించి మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు దారురాలు ఠాకూర్ రూపరాణి ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిర్మల్‌కు చెందిన ఠాకూర్ రూపరాణి (44) భర్త ఠాకూర్ రవీందర్ సింగ్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ జిల్లా పరిషత్,రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసేవారు.ఈ క్రమంలో ఆయనకు కొండూరి గంగాధర్ అనే నాల్గవ తరగతి ఉద్యోగి పరిచయమయ్యాడు.గంగాధర్, సర్వే నంబర్ 346,ప్లాట్ నంబర్ 179,అటెండర్స్ కాలనీ,లో ఎంప్లాయిమెంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ దేవల్ల గోవర్ధన్ పేరు మీద ఒక ప్లాటు అమ్మకానికి ఉందని రవీందర్ సింగ్‌కు తెలిపాడు.నిజానికి ఈ ప్లాటు 1996 సంవత్సరంలో ప్రభుత్వం తహసిల్దార్ ద్వారా అమీరుద్దీన్ అనే వ్యక్తికి కేటాయించినట్లుగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు.ఈ ప్లాటను 2006లో రూపరాణి,ఆమె భర్త ఆ ప్లాటును చూసి నచ్చడంతో,కె. గంగాధర్,డి.గోవర్ధన్ సమక్షంలో రూ.65,000/- చెల్లించారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## సింగరేణి హాస్పిటల్ తనిఖీ!!

● అణువణువు క్షుణ్ణంగా పరిశీలన
● రికార్డులు, వార్డుల ఇన్స్పెక్షన్
● హాస్పిటల్ అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ
● సింగరేణి డైరెక్టర్ ( పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ) గౌతమ్ పోట్రు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 8 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి ఆర్జీవన్ పరిధిలోని ఏరియా ఆసుపత్రిని మంగళవారం డైరెక్టర్ ( పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ) గౌతమ్ పోట్రు తనిఖీ చేపట్టారు. ఈ మేరకు ఆసుపత్రిలోని అనువణువు క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు, వార్డులను స్పెషల్ ఇన్స్పెక్షన్ చేశారు. హాస్పిటల్ అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ.ఎన్.టి. డాక్టర్ల కొరత ఉన్నందున అతి త్వరలోనే ఈ.ఎన్.టి. డాక్టర్లను నియమిస్తామని అన్నారు. తొలిసారి పదవి చేపట్టి ఆసుపత్రిని తనిఖీ చేపట్టిన డైరెక్టర్ పాకు ఆసుపత్రి ఏసీఎంవో డాక్టర్ అంబిక పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తక్షణ సాయంతో ప్రజల ఆరోగ్య రక్షకులుగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**జగద్గిరిగుట్ట జూలై 8 (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట 126 డివిజన్ దేవమ్మ బస్తీ కాలనీకి చెందిన మహదేవ్ నారాయణ తండ్రి మహదేవ్ పండరీనాథ్ (70) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.50 లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించారు. మంగళవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తక్షణ సాయంతో కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులుగా నిలిచిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, చింతల్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, శ్రీవెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పాపులు గౌడ్, సంపత్ రెడ్డి, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



**కూకట్ పల్లి, జూలై 8,(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి యక్కంటి వైఎస్సార్ సీపీ స్టేట్ బూత్ కమిటీ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి అధికార ప్రతినిధి శ్యామల మరియు కార్మూరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన తర్వాత భారీ కేక్ కట్ చేశారు వైఎస్ఆర్ అభిమానులు. కారుమూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకున్నారు. కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందింది అన్నా దానికి కారకుడు వైయస్సార్, చంద్రబాబు ప్రభుత్వంలో అటు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు పేదలకు ఆరోగ్యశ్రీ కూడా రావడంలేదని ఆయన అన్నారు. అధికార ప్రతినిధి శ్యామల మాట్లాడుతూ వైయస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన ఆశయాలు నిలవాలి అంటే మళ్లీ జగన్ ని సీఎం చేయాలని ఆమె కోరారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో పలు మౌలిక పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి,జూలై 8,(వార్తాప్రభ)** మహిళా డిగ్రీ కళాశాలలో రూ 40 లక్షలతో చేపట్టే సెమినార్ హాల్, రహదారితో పాటు పలు మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.

# ఎడిటోరియల్

## జగన్ కి కాపు కాస్తారా ?

ఏపీలో రాజకీయం మెల్లగా మారుతోంది. రాజకీయాల్లో భావోద్వేగాలు బాగా జోరుగా పనిచేస్తాయి. వాటి వల్ల ఫలితాలు మారిపోతాయి. అయితే అలా వచ్చిన ఫలితాలను విజయాలను జాగ్రత్తగా ఒడిసిపట్టుకుని సుస్థిరం చేసుకుంటే రాజకీయం స్పీడెక్కుతుంది. పార్టీకి పది కాలలకు సరిపడా పటిష్టత చేకూరుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.ఇక ఏపీలో రాజకీయాన్ని టర్న్ చేసేది పూర్తిగా గోదావరి జిల్లాలే అన్నది తెలిసిందే. ఈ జిల్లాలు కనుక ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంటే ఎంతటి మహామహులైనా కూడా చతికిల పడాల్సిందే ఎంతటి ఘనమైన విజయాలు సాధించిన పార్టీ అయినా నేల చూపులు చూడాల్సిందే. ఇది అనేకసార్లు రుజువు అయింది. ఇక చూస్తే 2024 లో కూడా వైసీపీ ఘోర పరాజయానికి టీడీపీ కూటమి అద్భుతమైన విజయానికి గోదావరి జిల్లాలు కీలక పాత్ర పోషించాయి. అక్కడ ఉన్న బలమైన సామాజిక వర్గం వన్ సైడెడ్ గా కూటమి వైపు మొగ్గు చూపించడంతో వైసీపీకి ఒక్కటంటే ఒక్క సీటు దక్కలేదు. వారాహి సభలలో పవన్ ఇచ్చిన నినాదం వైసీపీకి ఒక్క సీటూ దక్కరాదని, అది బ్రహ్మాండంగా పనిచేసింది.అయితే గిర్రున ఏడాది తిరిగాక ఇపుడు గోదావరి రాజకీయం ఎలా ఉంది అన్న చర్చకు వస్తే కనుక మెల్లగా కొంత మార్పు వస్తోంది అని అంటున్నారు. హాట్ ఫేవరేట్ గా ఉన్న జనసేన పార్టీకి కూటమి ప్రభుత్వంలో అతి ముఖ్య పాత్రతో పాటు ఏదో నాటికి పవన్ సీఎం అవుతారు అన్న ఆశతో మద్దతుగా నిలిచిన బలమైన సామాజిక వర్గం ఇపుడు ఏ రాయి అయితేనేంటి అన్న వేదాంత చింతనలో పడిందని అంటున్నారు.ఏపీలో ఎలా చేసినా ఏమి చేసినా వస్తే చంద్రబాబు లేకపోతే జగన్ మాత్రమే సీఎంలు అవుతున్నారు అన్నది విభజన తరువాత గత మూడు ఎన్నికలూ నిరూపించాయి. ఇక కొత్తగా జనసేన మంచి విజయాన్ని 2024 ఎన్నికల్లో సొంతం చేసుకున్నా పవన్ కి ఉప ముఖ్యమంత్రి పదవి మాత్రమే దక్కింది. ఉప ముఖ్యమంత్రి పదవి బలమైన సామాజిక వర్గానికి కొత్త కాదు. ఎందరో ఆ పదవిని చేపట్టారు.దాంతో కుంభస్థలాన్ని కొట్టాలీ అన్న తమ లక్ష్యం ఇంకా సుదీర్ఘంగానే ఉంది అన్నది కూడా అర్థం అవుతోంది అంటున్నారు. చంద్రబాబే మరో 15 ఏళ్ల పాటు సీఎం గా ఉండాలని పవన్ కళ్యాణ్ ఇస్తున్న స్టేట్మెంట్స్ పరి పరి విధాలుగా ఆలోచనలు ఆ సామాజిక వర్గంలో కలుగచేస్తున్నాయని అంటున్నారు. ఇక కూటమి పేరుతో అంతా ఒక చోట చేరాక రాజకీయం కూడా వన్ సైడ్ గా మారాక రెండో వైపు ఏ విధంగాను సర్దుకునేందుకు చాన్స్ లేకుండా పోయింది అని మధన పడుతున్న వారు ఉన్నారు.కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవులు చేపట్టాలనుకున్న వారికి మూడు పార్టీల వల్ల మిత్రుల వాటా వల్ల కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటివి కూడా చాలా మందిలో వేరే ఆలోచనలు కలుగచేస్తున్నాయని అంటున్నారు. సీఎం సీటు దక్కనపుడు పదవులు కుదించుకోవడం ఎందుకు అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో దారుణంగా ఓడించిన వైసీపీ వైపు కొంతమంది చూపు పడుతోంది అంటున్నారు.ఎన్నిక ఎన్నికకూ తేడాను చూపిస్తూ విలక్షణమైన తీర్పు ఇచ్చే గోదావరి జిల్లాలు ఈసారి కూడా తమ మార్క్ చూపిస్తాయని అంటున్నారు. వైసీపీలో కూడా కాపులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని జగన్ ఆలోచనలు చేస్తున్నారు ఇక గోదావరి జిల్లాల బాధ్యతలను రీజనల్ కో ఆర్డినేటర్ గా అక్కడ ఉన్న సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు అప్పగించారు. దాంతో ముందుగా గోదావరి జిల్లాల నుంచే నరుక్కు రావాలని వైసీపీ చూస్తోంది అంటున్నారుఇక లోతుగా విశ్లేషించుకుంటే రాజకీయం ఎపుడూ ఒక్కలా ఉండదు, అది పారే నదిలా ప్రవహిస్తూనే ఉంటుంది అలా చూస్తే కనుక వైసీపీ మంచి రోజుల కోసం తపన పడుతోంది. తమకు బలమైన ఆసరా దొరకాలని కోరుకుంటోంది. కాపు కాసే వారి కోసం అన్వేషిస్తోంది. రాజకీయంగా వస్తున్న మార్పులు వైసీపీకి ఏ మాత్రం అనుకూలంగా మారిగా గోదావరి తీరంలో తిరిగి ఫ్యాన్ రెక్కలు తిరిగే అవకాశం ఉంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## శ్రీ కనకదుర్గమ్మ కి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ



విజయవాడ పశ్చిమ జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆషాఢమాసం సందర్భంగా భవానీపురం ఊర్మిళ నగర్ లో ఉన్న శ్రీ మాతా గోవింద మాంబ సమేత శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం తరుపున విజయవాడ కనకదుర్గమ్మకు మంగళవారం ఉదయం దేవస్థానం వద్ద నుండి మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమ ,పొంగలి, పండ్లు, పలు రకాల స్వీట్లు, అరటిగెలలు పూజాసామగ్రితో సారె సమర్పించారు. మేళ తాళాలతో ఊర్మిళ నగర్ చర్చి సెంటర్, స్వాతి సెంటర్ మీదుగా అమ్మవారి దేవస్థానం వరకు కాలినడకన వెళ్లి అమ్మవారి దేవస్థానం ఆషాఢ సారె సమర్పించి అమ్మ వారి దర్శనం చేసుకొన్నారు .ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మహిళలు పాల్గొన్నారు .

## పక్షులతో లాభమెంతో!



కోయిలమ్మ పాడితే
వనమంతా సందడి
చిలుకమ్మ పలికితే
మధురమైన సవ్వడి
నెమలమ్మ ఆడితే
పావురాయి ఎగిరితే
కడు నేత్రానందము
గంతులేయు డెందము
కోడిపుంజు కూస్తే
తలపించు గడియారము
కోడిపెట్ట పొదిగితే
వృద్ధినొందు సంతానము
పక్షులతో లాభమే
మానవులకు పాఠమే
ప్రేమ కాస్త చూపాలి
వాటి మేలు తలవాలి

**గద్వాల సోమన్న,**
9966414580

# విజ్ఞాన భాండాగారాలు మన గ్రంథాలయాలు

### నగరపాలక కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు.



**మచిలీపట్నం జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**45వ డివిజన్ ఈడేపల్లి శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం ఉదయం నగరపాలక మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు వాల్మీకి రామాయణం చరిత్ర గురించి తెలుసుకోవడానికి ఆకస్మికంగా సందర్శించారం ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో అతి పురాతన ప్రాచీన గ్రంధాలు కూడా అందుబాటులో ఉండడం, రామాయణ, మహాభారత, ఇతిహాసాలు అందుబాటులో ఉండడం హర్షించదగిన విషయం అన్నారు. కమిషనర్ స్వస్థలం యొక్క చరిత్ర రామాయణంలో నిక్షిప్తమై ఉన్నదని, ఆ సమాచారం ఆయనకి దొరికిందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. గ్రంథాలయాలలో చాలా ప్రాచీన గ్రంధాలు నిక్షిప్తమై ఉన్నాయని, సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత వాటి వినియోగం తగ్గిపోయిందని, మనకు తెలియని ఎన్నో విషయాలు గ్రంథాలలో నిక్షిప్తపరిచారని అందరూ కూడా గ్రంథాలను చదవడం అలవాటు చేసుకోవాలని ,విద్యార్థి దశ నుండే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా మంచి జ్ఞానం అలవడుతుందని హితవు పలికారు. విద్యార్థులు వారికి కావలసిన సమాచారాన్ని తెలుసుకోవడానికి ఎక్కువగా గ్రంథాలను, గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలనీ తద్వారా సెల్ ఫోన్ తద్వారా సెల్ఫోన్ వాడటాన్ని తగ్గించవచ్చని సూచించారు గ్రంథాలయంలో పుస్తకాలను విభాగాల వారిగా విభజించి, ఎవరికి కావాల్సిన సమాచారాన్ని వారికి వెంటనే అందిస్తున్నటువంటి గ్రంథాలయ నిర్వాహకురాలును అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ ఇంచార్జ్ పివి ఫణి కుమార్ , గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆరాధ్యుడు వైయస్సార్

### ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి



**ఇబ్రహీంపట్నం, జూలై 08 (వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి ని కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు హాజరయ్యారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మహానేత స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆరాధ్యుడు వైయస్సార్ మాత్రమే అని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు దేవుడయ్యారని, ఆయన బాటలోనే వారి కుమారుడు జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. మంచి చేసినవారిని ప్రజలు ఎప్పుడు గుండెల్లో పెట్టుకుంటారని.. వైయస్సార్ ప్రజల గుండెలో ఎప్పటికీ చిరస్థాయిగా ఉండిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొటికలపూడి సర్పంచ్ రెంటపల్లి నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు పులి సువర్ణ రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు బోంతా సాంబశివరావు, బాణావత్ బాలాజీ, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానంలోఅత్యంత వైభవంగా శాకంభరీ ఉత్సవాలు

*ఇంద్రకీలాద్రి కి పోటెత్తిన భక్తులు*
*భక్తులకు ప్రత్యేక ప్రసాదం కదంభం పంపిణీ*
*ప్రత్యేక వసతులు ఏర్పాటుచేసిన ఈవో శీనా నాయక్*





**విజయవాడ పశ్చిమ జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ఎంతో వైభవంగా శాకంబరీ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి శాకంబరీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలో ఏ ప్రాంతంలో చూసినా కూరగాయలు, ఆకుకూరలతో అలంకరణ దృశ్యం కనిపిస్తోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు ఉత్సవాల నేపథ్యంలో ఈవో శీనా నాయక్ ఏర్పాటు చేశారు.వివిధ పురాణాల్లో అమ్మవారి ప్రత్యేక రూపంగా శాకంభరీ దేవిగా పేర్కొన్న ప్రకారం, లోకంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు శ్రీ దుర్గాదేవి శతాక్షి గా అవతరించి కాయగూరలు, ఆకు కూరలు భక్తులకు అనుగ్రహించిన విధంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మ వారి సన్నిధిలో శాకంభరీ ఉత్సవాలు ఆరంభించాలని 2007 లో అప్పటి ఆలయకార్యనిర్వహణాధికారి ఎస్. ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ సంకల్పించి, ప్రధాన అర్చకులు, ఇతర వైదిక ప్రముఖులు బృందం గా వెళ్లి వరంగల్ భద్ర కాళీ అమ్మవారి ఆలయం లో జరుగుతున్న శాకంభరీ ఉత్సవాల ఆనవాయితీ, శాస్త్రప్రమాణాలు పరిశీలించారు.అనంతరం ఇంద్రకీలాద్రి పై 2007 ఆషాఢ మాసం లో మొట్ట మొదటి సారిగా శాకంభరీ ఉత్సవాలు నిర్వహించారు.ఆలయఅలంకరణ, ప్రసాదం నిమిత్తం అవసరమైన కూరగాయలు రైతులు, వ్యాపారులు స్వచందంగా దేవస్థానంనకు విరాళముగా ఇస్తూ ప్రతి యేటా ఉత్సవాలు ఘనంగా జరగడానికి సహకరిస్తున్నారు.శాకంభరీ ఉత్సవాలు అనగానే బెజవాడ వాసులకు అమ్మ సన్నిధిలో వితరణ చేసే కదంభం ప్రసాదం స్మరణలో ఉంటుంది.కాయగూర ముక్కలు, బియ్యం, కందిపప్పు ప్రధాన దినుసులు గా సిద్ధం చేసే కదంభం ప్రసాదం ఈ మూడు రోజులు ఇంద్రకీలాద్రి పై ప్రత్యేకమని చెప్పవచ్చు.ఉదయం 6 నుండి రాత్రి 9 వరకు నిరంతరం భక్తులకు ఉచిత ప్రసాదం గా కదంభం అందిస్తున్నట్లు ఆలయ ఈ ఓ వి. కె. శీనా నాయక్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కదంభం తయారీ ప్రదేశం సందర్శించి పలు సూచనలు చేశారు. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

# మా పాస్ పుస్తకాలు ఇప్పించండి సారు.....

**● మూలపాడు పీఏసీఎస్ వద్ద పెట్రోల్ బాటిల్ తో రైతుల నిరసన ● మూలపాడు సొసైటీ అక్రమాలపై నోరు మెదపని అధికారులు ● సొసైటీ రిటైర్డ్ సెక్రెటరీ పాత్ర పై ఇప్పటివరకు తేలని లెక్కలు ● రిటైర్డ్ సెక్రటరీకి కొమ్ముకాస్తున్నది ఎవరు....?**



**ఇబ్రహీంపట్నం, జూలై 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్)లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి నిగ్గు తేల్చాలని రైతు కాకి జోజి మంగళవారం మరోసారి పెట్రోల్ బాటిల్ తో బైఠాయించాడు. తన పాస్ పుస్తకం తనకు ఇవ్వాలని, లేకుంటే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. ఇతనికి తల్లి మార్తమ్మ, మరో మహిళా రైతు సరోజని మద్దతుగా నిలిచారు. మహిళా రైతు తీసుకున్న రుణం చెల్లించినా పాస్ పుస్తకం ఇవ్వకపోవడంతో ఆమె కూడా బైఠాయించి నిరసన తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఆమె పుస్తకం వెతికి అప్పగించారు. తన పాస్ పుస్తకాన్ని తాకట్టు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని రైతు జోజి ఆరోపించాడు. మూలపాడుకు చెందిన బాధిత రైతు కొంతకాలం క్రితం సొసైటీలో రూ.75 వేలు రుణం తీసుకున్నాడు. ఈ రుణాన్ని రెండు నెలల క్రితం చెల్లించేశాడు. దీనికి సంబంధించి సొసైటీ అధికారులు ఎన్ వోసీ కూడా ఇచ్చారు. అయితే నాటి నుంచి అతని పాస్ పుస్తకం ఇవ్వకుండా సొసైటీ చుట్టూ తిప్పుకుంటున్నారు. విసిగిపోయిన రైతు గత నాలుగు రోజుల క్రితం సొసైటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆవరణలో నిరసనకు దిగాడు. ఇక్కడ పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కార్యదర్శి భారీ కుంభకోణం చేసినట్లు ఆరోపించాడు. దీనిపై స్థానిక పోలీసుల సూచన మేరకు అదేరోజు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఇంత జరిగినా అధికారులు, పోలీసులు స్పందించకపోవడంతో మంగళవారం మరోసారి పెట్రోల్ బాటిల్ తో సుమారు రెండు గంటల పాటు తన నిరసనను కొనసాగించాడు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ మూలపాడు పీఏసీఎస్ లో రైతులకు అన్యాయం జరిగితే కనీసం అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. రూ.4 కోట్లు స్కాం చేసిన విశ్రాంత కార్యదర్శి మాధవరావు దర్జాగా తప్పించుకుని తిరుగుతుంటే, పాస్ పుస్తకాల కోసం రైతులు పీఏసీఎస్ చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడిన మాధవరావుకు కొంతమంది అధికారులు స్థానిక నాయకులు కొమ్ముకాస్తున్నారు అని ఆరోపించాడు. జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. కాగా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రైతు జోజికి సర్దిచెప్పి నిరసనను విరమింపజేశారు. రైతు జోజితో పాటు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విశ్రాంత కార్యదర్శి మాధవరావును పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. ఈ పంచాయితీ పోలీస్ స్టేషన్ లో ఉంది.

# రైతుల పొలాల్లో పండ్ల మొక్కల పెంపకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత....



**కృత్తివెన్ను జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం సీతనపల్లి గ్రామంలో మంగళవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని పొలాలలో పండ్ల మొక్కల పెంపకం ను ప్రారంభించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుకోవడం ఉందని అన్నారు. రైతుల అభ్యున్నతికి తాను ఏమి చేయగలనో అది చేసి చూపిస్తానని కాగిత రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తులసిరావు ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య కొమ్మల్లపూడి నీటి సంఘం అధ్యక్షులు కూన సాని శ్రీనివాస్ ఆంజనేయులు చేకూరి వెంకట్రావు తోట రాజేంద్రప్రసాద్ వాసు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

# ఏటూరు వావిలేరులో వరి పంట పరిశీలన



**చేజర్ల జూలై 08 (వార్తాప్రభ)** మండలంలోని ఏటూరు వావిలేరు గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి.హిమబిందు వరి పంటను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు సాగు చేస్తున్న పంట పొలాలుకు పంట నమోదు అనగా ఈ క్రాప్ చేయించుకోవలసిందిగా తెలియపరిచారు.అదేవిధంగా క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు.పంట రుణం తీసుకోని రైతులు వారి వరి పంట రైతు వాటా ఎకరానికి 840 రూపాయలు కామన్ సర్వీస్ సెంటర్ ను సంప్రదించి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.అదే విధంగా అన్నదాత సుఖీభవకి అర్హులై ఉండి లిస్టులో పేరు లేని ఎడల పట్టాదారు పాసుబుక్ కి ఆధార్ కార్డు లింక్ చేసుకుని రైతు సేవా కేంద్రంలో సంప్రదించవల సినదిగా తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత విఏఏలు సూర్యనారాయణ సుజాత మరియు రైతులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెంలో ఘనంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి,



**రెడ్డిగూడెం జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ండ్డిగూడెం మండలం వైసీపీ పార్టీ అధ్యక్ష్యుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి మరియు వైసీపీ పార్టీ జిల్లా , మండల , గ్రామ వైసీపీ సీనియర్ నాయకుల ఆధ్యర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో పేదల, విద్యార్థుల, రైతు పక్షపాతి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబాలకు చేసిన మంచిని గుర్తు చేసుకుంటూ ప్రజలు స్వచ్ఛందంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ర్యాలీ నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్ అని. వైఎస్ఆర్ హయాంలో విద్యా, ఆర్యోగ్యం, వ్యవసాయం, వాణిజ్య అభివృద్ధి అంటూ అన్ని వర్గాల వారి ఆదరణ చూసుగొనేలా ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మన్నన చూరగొన్న నాయకుడు వైఎస్ఆర్ అని అలా తండ్రి బాటలోనే వారి తనయుడు , వైఎస్ఆర్ సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ పరిపాలించారు అని అంత గొప్ప పరిపాలన మరలా తిరిగి రావాలని కోరుకున్నారు!!మహానాయకుడు డాక్టర్.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతిని మండలంలోని గ్రామ గ్రామాన ఇంత ఘనంగా నిర్వహించిన ప్రతి నికార్సైన సీనియర్ వైసీపీ సీనియర్ నాయకులు, నికార్సైన వైసీపీ నాయకులు, వైసీపీ సానుభూతిపరులులి అందరికీ పేరు పేరున వైసిపి రెడ్డిగూడెం మండల పార్టీ నాయకుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి (కత్తుల)ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అందరూ పాల్గొనారు.

# సుపరిపాలనలో - తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం



**జగ్గయ్యపేట జులై 8 (వార్తప్రభ)**మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు. జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది. అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ లతో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో తాము ఇంటింటికి తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమాభివృద్ధికి పి-4 కార్యక్రమం

### పేదరికాన్ని రూపుమాపడంలో కలిసికట్టుగా పని చేయాలి- మంత్రి కొల్లు రవీంద్ర




**మచిలీపట్నం జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్ (పి 4) విధానం ద్వారా పేదల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం ఉదయం ఆయన నగరంలోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి పి-4 కార్యక్రమం అమలుపై పట్టణ, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, పార్టీ నాయకులు తదితరులతో సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎ-4 కార్యక్రమ ఉద్దేశాన్ని వారు వివరించి, సలహాలు, సూచనలు కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పి 4 ప్రపంచంలోనే ఒక గొప్ప కార్యక్రమం అని పేర్కొంటూ, మెరుగైన సమాజ నిర్మాణం కోసం రూపకల్పన చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన వ్యక్తుల సహకారంతో దిగువ కుటుంబాలను పైకి తీసుకురావాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని, తద్వారా 2029 నాటికి సమాజంలోని పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రణాళిక ద్వారా పేదరిక నిర్మూలన, సమాజ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం అందించేందుకు సాధ్యమవుతుందన్నారు. పి 4 పథకం సమాజంలోని అగ్రశ్రేణి 10 శాతం ధనవంతులను ప్రోత్సహించి, దిగువన ఉన్న 20 శాతం పేద ప్రజలను దత్తత తీసుకొని వారికి మద్దతు ఇచ్చేలా చేస్తుందని, ధనవంతులు మార్గదర్శిగా వ్యవహరిస్తూ దిగువన ఉన్న బంగారు కుటుంబాలకు చేయూతనందించేలా చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్లో 19,17,151 బంగారు కుటుంబాలు గుర్తించగా, అందులో 1,64,546 బంగారు కుటుంబాలను 10,343 మంది మార్గదర్శిలు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. కృష్ణాజిల్లాలో 68,948 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో 2,723 బంగారు కుటుంబాలను 3,44 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని, మచిలీపట్నం నియోజకవర్గంలో 9,778 బంగారు కుటుంబాలు గుర్తించామని, అందులో 398 బంగారు కుటుంబాలను 106 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో 76 గ్రామ వార్డు సచివాలయాలు ఉన్నాయని, డివిజన్ ఇన్చార్జిల సహకారంతో సిబ్బంది వారి పరిధిలో ఉన్న మార్గదర్శిలను గుర్తించాలని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వారికి వివరించి ప్రోత్సహించాలని సూచించారు. మచిలీపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

**పేదరికాన్ని రూపుమాపే పి 4** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మూలన కాలేదని, అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలనే లక్ష్యంతో పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన ధనికులను గుర్తించి, పేదలను దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అన్నారు. బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారిలో అవసరం ఉన్నవారికి ఆర్థిక సహాయం లేదా వస్తు సేవల రూపంలో చేయూత అందించడం, పిల్లల చదువుకు ఖర్చును భరించడం, ఇళ్ళ నిర్మాణాలకు సహకారం అందించడం, యువతకు ఉపాధి కల్పించడం తదితర సేవలను మార్గదర్శిల ద్వారా అందించి పేదల స్థితిగతులను మార్చాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి సచివాలయ పరిధిలోని దేశ విదేశాలలో స్థిరపడిన ధనికులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి ఎల్ నిత్యానంద, మండల ప్రత్యేక అధికారి పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, తహసిల్దార్ మధుసూదన్ రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, పట్టణ గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం

### తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 8 (వార్తప్రభ)**సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో 18 వ వార్డు మార్కండేయ బజారులో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సుస్థిరతను సమగ్ర అభివృద్ధిని ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలను తీసుకొస్తుందని నైతిక విలువలతో పారదర్శకతతో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ సుపరిపాలన దిశగా పయనిస్తుందని గ్రామీణ అభివృద్ధి సమగ్ర సదుపాయాలు ఉపాధి అవకాశాలు సృష్టి పరిశ్రమల ప్రోత్సాహం విద్య వైద్య రంగాలలో నాణ్యతను మెరుగుపరచబడటం జరుగుతుందని గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడం కొత్త పెట్టుబడులు ఆకర్షించడం యువతకు ఉపాధి కల్పించండం, మహిళలకు సాధికారతను మరింత బలోపేతం చేయడం కూటమీ ప్రభుత్వ ప్రధాన లక్షణం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్ర, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రి నరసింహారావు, గొట్టె నాగరాజు, పేరం సైదేశ్వర రావు, షేక్ ఖాసిం, బొల్లేపల్లి భోజరాజు, మల్లెల కొండయ్య, కటికల అనిల్, సయ్యద్ అన్వర్, పూసల పుల్లారావు, కాటగాని నరసింహారావు, దువ్వల రామకృష్ణ, పొట్టబత్తిన గంగాధర్, పునుగుపాటి పుల్లారావు, క్లస్టర్ షేక్ ఖాసిం, పున్న ఉపేంద్ర, చెరుపల్లి నాగరాజు, మల్లెల కనకరాజు, కోట ప్రభుజి, తూములూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పి4తో ముక్తేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకుంటాం : గద్దె



**జి.కొండూరు :జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనారోగ్యంతో మృతిచెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గద్దె రామ్మోహన్ అన్నారు.పటమట కౌండిన్య నగర్కు చెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందారు. ముక్తేశ్వరరావు టీడీపీ బూత్ లీడర్గా కూడా గతంలో పనిచేశారు.అలాగే పార్టీలో చురుకైన వ్యక్తిగా నిస్వార్థంగా పనిచేశారు. ఇటీవల క్యాన్సర్కు గురికావటంతో అనారోగ్యంతో ఇబ్బందిపడుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. సగ్గుర్తి ముక్తేశ్వరరావు భౌతిక కాయానికి గద్దె రామ్మోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పి 4 పథకంలో భాగంగా సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ముక్తేశ్వరరావు సతీమణి కీర్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేలా కఅషి చేస్తానని తెలిపారు. కుమార్తె సగ్గుర్తి సాత్విక చదువుకు పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. మట్టిఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టీడీపీ డివిజన్ ఇన్చార్జ్ గరికిపాటి భద్రి, బిసి నాయకుడు ఆర్.యల్లబాబు, టిడిపి 13వ డివిజన్ అధ్యక్షులు గద్దె ప్రసాద్, శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పెరిపి ఈశ్వర్, ఆర్టీసీ యూనియన్ లీడర్ సగ్గుర్తి ప్రభాకరరావు, టిడిపి , జనసేన నాయకులు ఉన్నారు.

# విజయవాడ పశ్చిమలో ఘనంగా వైయస్ ఆర్ జయంతి వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న మాజి మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు







**విజయవాడ పశ్చిమ జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా విజయవాడ పశ్చిమలోని పలు డివిజన్ లలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో మాజిమంత్రి, పశ్చిమ వైసిపి ఇంఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.40వ డివిజన్, బ్యాంక్ సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో మాజీ మంత్రివర్యులు, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.42వ డివిజన్, శివాలయం సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.43వ డివిజన్, చర్చి సెంటర్, బేవర నాగేశ్వరరావు వీధి లోగల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి నాయకులు బేవర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో వెలంపల్లి శ్రీనివాసరావు గారు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.44వ డివిజన్, చెరువు సెంటర్ వద్ద వైసిపి క్లస్టర్ అధ్యక్షులు బోండా నిరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు, ఇన్స్టాంట్ చపాతీ ప్యాకెట్లను పంపిణి పంచారు49వ డివిజన్, ఫ్రైజర్ పేట వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు , వైసిపి నాయకులు తంగిరాల కృప ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసారు.34వ డివిజన్, ఎర్రకట్ట డౌన్ వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి మైనారిటీ నాయకులు షేక్ మెహబూబ్ (మాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో వెలంపల్లి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, ఎపిఐడిసి మాజీ చైర్మన్ బండి పుణ్యశీల, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.52వ డివిజన్, బ్రాహ్మణ వీధి రావి చెట్టు సెంటర్ వద్ద 52వ డివిజన్ వైసిపి ఇంచార్జ్ తంగెళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో వెలంపల్లి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు బన్నులు, విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణి చేసారు.53వ డివిజన్, రాయల్ హోటల్ సెంటర్ వద్ద 53వ డివిజన్ వైసిపి ఇంచార్జ్ గురుమహంతు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని ఆయన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణి చేసారు.54వ డివిజన్, పంజా సెంటర్ వైసిపి నాయకులు పైడాడ శ్రీనివాసరావు , రుద్రపాటి తేజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణి చేసారు.48వ డివిజన్, గౌతమ్ పబ్లిక్ స్కూల్ వద్ద వైసిపి క్లస్టర్ అధ్యక్షులు అయితా కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో వెలంపల్లి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు, మహిళలకు చీరలు పంపిణి చేసారు.47వ డివిజన్, మరుపిళ్ల చిట్టి గారి పార్క్ ఎదురు స్థానిక డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొన్న ఆయన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణి చేసి, అన్నదానం చేసారు.46వ డివిజన్, మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో వెలంపల్లి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణి చేసి, అన్నదానం చేసారుఈ కార్యక్రమాలలో నగర్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి , కార్పొరేటర్లు శిరంశెట్టి పూర్ణచంద్రరావు , రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్నాటి రాంబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిబిఎలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**విజయవాడ, జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని బెజవాడ బార్ అసోసియేషన్ ప్రాంగణంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, పుట్టినరోజు వేడుకలను న్యాయవాదులు నిర్వహించారు. బిబిఎ అధ్యక్షుడు ఎకె బాషా, మాజీ అధ్యక్షుడు చంద్రగిరి విష్ణువర్ధనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అనంతరం ఎకె బాషా మాట్లాడుతూ అందరితో ఆప్యాయంగా మాట్లాడే మహానేతగా అభివర్ణించారు. చంద్రగిరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పేద, బడుగు, బలహీనవర్గాలకు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. ఆయన పేదప్రజలకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంటు వంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికి నేనున్నానని భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడని కొనియాడారు. చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ బ్రతికుంటే రాష్ట్రం చిన్నాభిన్నమయ్యేది కాదని పేర్కొంటూ, ఆయన చేసిన సేవలను కొనియాడారు. వైఎస్ఆర్ చనిపోయి 15 సంవత్సరాలు దాటినా ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తిగా నిలిచిపోయారని చెప్పారు. కార్యక్రమంలో ఐలా రాష్ట్ర కార్యదర్శి షరీఫ్, బత్తుల వెంకటేశ్వర్లు, మోటుపల్లి విశ్రావు, నిర్మల్ రాజేష్, వలి ఇతర న్యాయవాదులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ గంగానమ్మ కి మొక్కు తీర్చుకొన్న సాయి అమరావతి హైట్స్ నివాసి



**విజయవాడ పశ్చిమ జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కోరిన కోర్కెలు తీర్చే శ్రీశ్రీశ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర దేవస్థానం లో కొలువైవున్న అమ్మవారి కి మంగళవారం సాయి అమరావతి హైట్స్ నివాసి మొక్కు తీర్చుకొన్నారు. శ్రీ దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆలయానికి భక్తులకు స్వయంగా స్వాగతం పలికారు. పుణ్యస్త్రీలు పూజా ద్రవ్యాలతో ఊరేగింపు గా కాలి నడకన అపార్ట్మెంట్ నుండి చిట్టినగర్ కుండల మార్కెట్ లో ఉన్న అమ్మవారి దేవస్థానం కి వచ్చారు.అక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాయి అమరావతి హైట్స్ నివాసులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారి ఆలయానికి వచ్చారు.అమ్మవారి అనుగ్రహముతో తమ ఇంట జరిగిన ఓ శుభ ప్రదమైన సంఘటన చోటు చేసుకుందని ఓ వ్యక్తి ఆధ్వర్యంలో ఈ వూరేగింపు నిర్వహించాడు. కాగా కోరిక వారికి కొంగు బంగారమైన అమ్మవారిని కొలిచిన వారికి అమ్మవారి ఎప్పుడూ వెంటే ఉంటారని శ్రీ దేవీ ఉపాసకురాలు శ్రీశ్రీశ్రీ తమ్మిన రవీనా అన్నారు.

## మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సమీక్ష సమావేశం






**విజయవాడ పశ్చిమ జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ నూతన బిల్డింగ్ నందు కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాల మేరకు ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే అర్జున్ రావు అధ్యక్షతన ప్రజారోగ్య శాఖ సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో డోర్ టు డోర్ కలెక్షన్, సెగ్రిగేషన్, ప్రజారోగ్య శాఖ కార్మికులు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం దీనిలో శానిటరీ సెక్రటరీలు శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు వారి పర్య వేక్షణలో అవగాహన కల్పించడం,ఏ పీ సీ ఎమ్ ఎమ్ ఎస్ యాప్ ద్వారా దైనందిన కార్యక్రమాలను పూర్తి చేయడం, లోడర్ పాయింట్లు పరిశుభ్రంగా ఉంచడం, వెక్టార్ కంట్రోల్ పైన అవగాహన కల్పించడం మరియు నిర్మూలించడం, ఐడెంటిఫై చేసిన గార్బేజి వనరబుల్ పాయింట్స్ను ప్రతిరోజు శు భపరచడం, ట్రేడ్ లైసెన్సులు పాతవి కట్టించడం కొత్తవి చట్ట ప్రకారం లైసెన్సులు మంజూరు చేయడం, పురమిత్ర మరియు పిజిఆర్ఎస్ కంప్లైంట్లు సరైన సమయంలో తగు చర్యలు తీసుకోవడం, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించడం 120 మైక్రాల కన్నా తక్కువ పరిమాణం గల క్యారీ బ్యాగుల వాడకం నిషేధం మరియు అపరాధ రుసుము వసూలు చేయడం మరియు కవర్లను సీజ్ చేయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలైనా ప్రతినెలా మూడో శనివారం నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజారోగ్య శాఖ దైనిందన కార్యక్రమంలో చేయు ప్రతి కార్యక్రమాన్ని మెరుగైన స్థాయిలో పనిచేయుటకు అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ కార్యక్రమంలో మూడు సర్కిళ్లలో పనిచేయుచున్న అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ , డాక్టర్ బాబు శ్రీనివాస్ , డాక్టర్ గోపాల్ నాయక్ , శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానీటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వితంతు పెన్షన్ల నిలిపివేత కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం : పెడన వైస్ చైర్మన్ ఖాజా



**పెడన, జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ విధానాల్లో అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందని, దీనికి వితంతు పెన్షన్ల నిలిపివేతే నిలువెత్తు సాక్ష్యమవుతోందని పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా తీవ్రంగా విమర్శించారు .2025 ఏప్రిల్ 28న అర్హులైన లబ్ధిదారులకు "పింఛను మంజూరు పత్రం" అందజేసి, జూన్ 1న పెన్షన్ పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ నేటికి రెండు నెలలు గడిచినా ఒక్క రూపాయి కూడా లబ్ధిదారులకు అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని ఖజానాలో జమ చేయడం ద్వారా బాధ్యత నిర్వర్తించినట్టుగా నటిస్తోందని, అదే సమయంలో ఆ మొత్తాన్ని తిరిగి రిటర్న్ డిపాజిట్ చేయించుకోవడం వల్ల వితంతువులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.భర్త మరణించిన అనంతరం భార్యకు అందాల్సిన వితంతు పెన్షన్ను సరైన సమయంలో కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఖాజా ఆరోపించారు. సంక్షేమ పథకాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల నమ్మకం పూర్తిగా కోల్పోతుందని హెచ్చరించారు.

# సుపరిపాలన తొలి అడుగుతో ప్రజలందరికీ మరింత సంక్షేమం-లంక లితీష్

- మైలవరంలో 6వ రోజు రోజు ఇంటింటికి ప్రచారం చేస్తున్న టిడిపి నేతలు



**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి ప్రచారంతో ప్రజలందరికీ మరింత సంక్షేమం చేకూరుతుందని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ అన్నారు.తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా 6వ రోజు మైలవరం పట్టణంలోని 101, 103బూత్ లలో గడపగడపకు తిరుగుతూ ఏడాది పాలనలో రాష్ట్రం ప్రభుత్వం చేసిన, చేయబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి కై ఎమ్మెల్యే వసంత చేస్తున్న కృషిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదవారి మొఖంలో చిరునవ్వే చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- పట్టణంలోని 32, 22 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే..





**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని, రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 32, 22 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమవుతు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే రాము ఏడాదిగా కూటమి ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి పాలనను వివరించే కరపత్రాలను ప్రజానీకానికి పంపిణీ చేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైలు పేటలో స్థానికులు డ్రైనేజీ సమస్య చెప్పడంతో తక్షణమే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. సమస్యను పరిష్కరించాలన్నారు. 24 గంటల్లో నివేదిక అందించాలని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు. వార్డు పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రాముతో పాటుగా కూటమి నాయకులు, టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే రాముతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా వార్డు పర్యటనలకు వస్తున్న ఎమ్మెల్యే రాముకు మంగళ హారతులతో మహిళలు, పూలమాలలతో స్థానిక ప్రజలు, కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, గోకవరపు సునీల్, పార్టీ నాయకులు షణ్ముఖ రెడ్డి, బురాడ మధు, గంట అజయ్, పందెంల మల్లీ, బడపల్ల హరి, లింగం చిట్టిబాబు, నిరంజన్, కోడూరి ప్రభు, ఆదినారాయణ, త్రివేణి శంకర్, వసంతవాడ దుర్గారావు, పోలాసి ఉమా మహేశ్వరరావు, అడుసుమిల్లి శ్రీనివాస్.. 32వ వార్డు టిడిపి నాయకులు చందు శ్రీనివాస్, లక్ష్మణరావు, గొర్రెల నరేంద్ర కుమార్, సురపునేని బాబి, మనోజ్, యార్లగడ్డ మురళీకృష్ణ, గొర్రెల పాండురంగారావు, ప్రసాద్, అన్నపురెడ్డి జగన్.. 22వ వార్డు టిడిపి నాయకులు అమిర్ బాషా, ఆకారపు రాజేష్, కొండా, సౌకత్ జానీ, జమీర్ బాషా, మరియదాసు, పైడిముక్కల వంశీ.. గుడివాడ పట్టణ పరిధిలోని పలు వార్డులకు చెందిన టిడిపి నాయకులు, టిడిపి అనుబంధం విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఏది అవసరమో అది.. అమలు చేసిన నాయకుడు వైయస్సార్

-కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి 76జయంతి కార్యక్రమం గుడివాడ మండలం శేరి గోల్వేపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌విక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘమైన దూర దృష్టితో వైయస్సార్ సంక్షేమ పథకాలు అమలు చేశారు. పేదరికం వలన చదువు మధ్యలో ఆగకూడదని ఫీజు రియంబర్స్మెంట్ తీసుకొచ్చారు. పేదవాడు ఉన్నత హాస్పిటల్ వెళ్లి వైద్య సేవలు పొందాలని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించకపోయినా రైతులకు ఉచిత విద్యుత్ అందించారు. ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగిన నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వస్తుందంటే అది వైయస్సార్ కృషి. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి అమలు చేసిన నాయకుడు వైయస్సార్‌ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గోళ్ళ రామకృష్ణ, కారే జోసఫ్, మెండ కిరణ్ కుమార్, ఏలేటి ఆంజనేయులు, పల్లపోతు జోజి బాబు, చేబ్రోలు సురేష్, గిద్యోను పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తున్న వైసీపీ నేతలని రాజకీయాల నుండి బహిష్కరించాలి

- ఈ ఘటన పై వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే స్పందించాలి
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ డిమాండ్



**విజయవాడ, జూలై 8 (వార్తాప్రభ) :** వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి లాంటి వారు మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై చౌకబారు, వ్యక్తిగత వ్యాఖ్యలతో బహిరంగంగా అవమానించడం చాలా సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక్క ప్రకటనలో తెలిపారు.వైసీపీకి చెందిన మాజీ మంత్రులు మరియు ఇతర నాయకులు వేదికపై ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు సిగ్గు లేకుండా చప్పట్లు కొట్టి మద్దతు ఇవ్వడం మరింత దిగ్భ్రాంతికరమన్నారు. ఇదేనా వైసీపీ నాయకత్వం సంస్కృతినీ ఆయన ప్రశ్నించారు? వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తక్షణమే మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిపై చర్య తీసుకుని వారిని సస్పెండ్ చేస్తారా లేదా అలాంటి విషపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తూనే ఉంటారా అని ప్రశ్నించారు? రాజకీయాలు వ్యక్తిగత జీవితాల గురించి కాదు, ప్రజల సమస్యల గురించి ఉండాలన్నారు. మహిళలపై ఇటువంటి అసభ్యకరమైన మాటలు పూర్తిగా ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి పౌరుడు మహిళలకు అండగా నిలబడాలనీ పిలుపునిచ్చారు. రాజకీయాలలో సభ్య సమాజం తలదించుకునే ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మహిళలని అసభ్యకరంగా దూషిస్తున్న వైసీపీ నేతల వైఖరిపై ఆ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించాలని వల్లూరు భార్గవ్ డిమాండ్ చేశారు.

# దేశంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ - గుడివాడ వైసిపి నాయకులు

- నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు..
- స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన నేతలు..





**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక రాజేందర్ నగర్ లోని గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వైయస్సార్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం అబు, యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, సీనియర్ నాయకులు పాలేటి చంటి, ఎంపీపీ పేయ్యల ఆదాం, తదితర నేతలు ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ దేశంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. తండ్రి బాటలోనే సీఎం వైఎస్ జగన్ పయనిస్తున్నారన్నారు. వైయస్సార్ ఆశయాలకు అనుగుణంగా మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా శ్రీను, షేక్ బాజీ, షేక్ సయ్యద్, తులిమిల్లి యషయ్య, అడబాల అప్పారావు, దుద్దు చిన్నా, జడ్పిటిసి గొల్ల రామకృష్ణ, చింతల భాస్కరరావు, న్యాయవాది మురళి, అగస్త్యరాజు కృష్ణమోహన్, లోయ రాజేష్, అద్దేపల్లి పురుషోత్తం, చుండూరి శేఖర్, పొట్లూరి కృష్ణారావు, కలపాల కిరణ్, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి, హారిక, మద్దాలి సురేఖ, షేక్ రమీజా, రాణి, మూడేడ్ల ఉమా, బెజవాడ విజయ రాణి, కొలుసు నరేంద్ర, పొదిలి సత్యనారాయణ, కామరాజు భవన్నారాయణ, ధనియాల పేట భాష, రెమల్లి నిలాకాంత్, క్రేన్ బాబి, తాళ్లూరి ప్రశాంత్, మామిళ్ళ ఎలిషా, చిన్న నారాయణరెడ్డి, యం.అజయ్, సింహాద్రి రాంబాబు, జోగా కిషోర్, చింతాడ నాగూర్, వేంపల అప్పారావు, పిండి బాలు, తోట రాజేష్, కరీముల్లా బేగ్, మెండాకిరణ్, కారే జోసఫ్, గుదే రవి, చుండి బాబి, అల్లం రామ్మోహన్రావు, కంచర్ల జగన్, ఇమ్మడి అశోక్ కుమార్, సాయన నాగబాబు, లోయ రాధాకృష్ణ ,తోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం అలవర్చుకోవాలి : కలెక్టరు షన్మోహన్



**పెద్దాపురం,జూలై 8 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం వడ్లమూరు గ్రామంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టరు షన్మోహన్ సగిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయితీ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు చెట్లు ఎంతగానో సహకరిస్తాయన్నారు. దానికి గానూ ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.దానిని అనుసరిస్తూ రహదారుల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో ఫలాలనిచ్చే మొక్కలు నాటడం ద్వారా ప్రయోజనం పొందవచ్చునన్నారు. ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీరమణి,తహశీల్దారు వెంకటలక్ష్మి,ఎంపిడివో డి. శ్రీలలిత,ఎస్ఐ మౌనిక, గ్రామ సర్పంచి, గ్రామ నాయకులు, పంచాయితీ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సీఎం వై ఎస్ రాజ శేఖర్ జయంతి సందర్బంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**పెనుగంచిప్రోలు,జూలై 8 (వార్తాప్రభ) :** ఆరోగ్య శ్రీ సృష్టికర్త, జలయజ్ఞ ప్రదాత దివంగత మహానేత స్వర్గీయ డా: వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతినీ పెనుగంచిప్రోలు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నందు మంగళవారం రోగులకు బ్రెడ్లు, ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. నాగరాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ , జిల్లా బీసీ సెల్ కార్యదర్శి చేని రాంబాబు, ట్రేడ్ యూనియన్ కార్యదర్శి గద్దది వెంకటరత్నం (పెద్దోడు), జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి యర్రంశెట్టి నాగబాబు ,ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు మొండెం రామారావు ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు రవి , గ్రామ ఉపాధ్యక్షులు నందిగం నరేష్ ,గ్రామ యూత్ కన్వీనర్ మల్లెబోయిన సైదులు , గ్రామ ప్రధాన కార్యదర్శి బొజ్జ సాయిరాం , గ్రామ కార్యదర్శి గజం నాగేంద్ర , గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధార గౌతమ్ , గ్రామ ప్రచార విభాగం కన్వీనర్ వేముల గోవర్ధన్ , గ్రామ వాలంటీర్స్ విభాగం అధ్యక్షులు కుంచల సాయి సుధీర్ , గ్రామ కార్మిక విభాగం అధ్యక్షుడు చింతమల హరిబాబు ,గ్రామ విద్యార్థి విభాగం అధ్యక్షులు తూము గోపీ, యువజన నాయకులు ఇటూరి వెంకటే ,దైదా వినోద్ ,పెనుగొండ గోపాలకృష్ణ , బోసు , చింతల రమేష్ , దేరంగుల వెంకట్రావు ,వెంకటరత్నం, బీమవరపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరం లో మనోహర్ నాయుడు నీ అభినందించిన రాజ్యసభ సభ్యులు



**పెనుగంచిప్రోలు, జూలై 8 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి దినోత్సవాలు సందర్భంగా తాడేపల్లి లోని వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యువనేత వట్టెం మనోహర్ నాయుడు తన రక్తాన్ని దానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు సీనియర్ నాయకులు అయోధ్య రామిరెడ్డి , సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనమండలి సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్చార్జ్ లేళ్ళ అప్పి రెడ్డి లు మనోహర్ నాయుడు ని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నెడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ , రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- స్వచ్ఛందంగా పాల్గొనీ రక్తదానం చేసిన యువతరం..
- బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన యువత..



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో మరణం లేని మహా నేతగా ప్రజల గుండెల్లో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైసీపీ కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ అన్నారు. జిల్లా వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్సార్ 76వ జయంతి వేడుకలు గుడివాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నేతలు మరియు యువజన విభాగ నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువజన విభాగ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాళీ మీడియాతో మాట్లాడారు నేడు తెలుగు రాష్ట్రాల్లో పేదలు మెరుగైన ఆరోగ్యం పొందుతున్నారంటే అది వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ వల్లే అన్నారు. వైఎస్సార్ ఆశయాలను వైఎస్ జగన్ కొనసాగిస్తున్నారన్నారు. వైయస్సార్ ఆశయాల సాధనకు మాజీ మంత్రి కొడాలి నాని, యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, వర్కింగ్ అధ్యక్షుడు సిద్ధార్థ రెడ్డి ల నాయకత్వంలో తామంతా పనిచేస్తామన్నారు. కృష్ణా జిల్లా యువత ఆధ్వర్యంలో నేడు జరిగిన వైయస్సార్ జయంతి వేడుకల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చి పాల్గొని విజయవంతం చేసిన యువజన విభాగ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. వైసీపీ యువజన విభాగ నాయకులు అద్దేపల్లి పురుషోత్తం, కోపురి ప్రకాష్, వీర బత్తిన రవితేజ, భాష్యం హర్ష, షేక్ ఖదీర్, అనుములుగుర్తి శ్యామ్, మెండాల రాఘవులు, రాలంకి నాగేంద్రబాబు, అబ్దుల్ ముజీబ్, లక్ష్మీపురం వెంకటేష్, మహమ్మద్ ఆరిఫ్, చిన్ని సాయి, తోట రాజేష్, పైడి సుబ్బారావు, కొండా విజయ్, అద్దేపల్లి హరి ప్రసాద్, చుండి బాబి, బండి మహేష్, ఓలేటి సందీప్ కుమార్ పిట్ట సాయిరాం, తదితర పార్టీ మరియు యువజన విభాగ నాయకులు రక్తదానం చేసిన వారిలో ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి





**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడివాడ పట్టణంలోని దాదాపు అన్ని వార్డుల్లో మంగళవారం కూటమి నాయకులు ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ఏడాది పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు 4.1 కార్యక్రమాన్ని గుడివాడ పట్టణం 30వ వార్డు ధనియాలపేటలిలో ఈరోజు కి స్వయంగా 200 కుటుంబాలను కలిసి కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి పనులు గురించి కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు వార్డు ప్రజలకు వివరించారు.

**పదిహేడవ (17) వార్డులో..**

: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలు మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మన 17వ వార్డు ఇంచార్జ్ మరీదు రోహిన్ కరుణ గారి ఆదేశాల మేరకు 17వ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి తిరిగి పార్టీ గురించి వివరిస్తూ తెలుగుదేశం ఇంచార్జ్ మరియు కార్యకర్తలు మరీదు రోహిన్ కరుణ, సీనియర్ తెలుగుదేశం నాయకులు దేవరపల్లి కోటి, మదుకూరి ప్రభాకర్ మరియు జనసేన మైనార్టీ గుడివాడ నియోజకవర్గ నాయకులు షేక్ మీరాషరీఫ్ లు ఈ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వం ప్రింటర్లకు రాయితీలను కల్పించాలి -ఎపి ఆఫ్సెట్ ప్రింటర్స్ అసోసియేషన్

**జి.కొండూరు,జూలై 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రింటింగ్ రంగాన్ని ప్రోత్సహించటంతోపాటుగా పరిశ్రమగా అభివృద్ధి చెందటానికి అవసర మైన అవకాశాలు కల్పిస్తూ, ప్రింటర్లకు రాయితీలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఆఫ్సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ (ఎపిఒపిఎ) అధ్యక్ష,కార్యదర్శులు ఎన్.నాగేశ్వరరావు, ఇ.ఫణి విజ్ఞప్తిచేశారు. విజయ వాడ గాంధీనగర్‌లోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రింటింగ్ పరిశ్రమ, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో సమానంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రింటింగ్ యూనిట్లకు విద్యుత్ కేటగిరీ 2 నుంచి కేటగిరీ 3కి మార్చాలని కోరారు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రింటింగ్ సబ్జెక్టును చేర్చడం బి.టెక్ ప్రింటింగ్ కోర్సును ప్రవేశపెట్టా లనీ, రాష్ట్రంలో కూడా తెలంగాణా మాదిరిగా ప్రభుత్వ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రింటింగ్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని కోరారు.అసంఘటిత రంగంలోని కార్మికులతో సమానంగా ప్రింటింగ్ పరిశ్రమ కార్మికులకు ప్రయోజనాలను విస్తరించాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లతో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో ప్రింటింగ్ కోర్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేశారు.అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రారంభించ బడుతున్న ఎంఎస్ఎంఇ పార్కులలో ప్రాధాన్యత, రిజర్వేషన్ల తో ప్రింటింగ్ యూనిట్లను అందించడంలో ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖలోని ఉద యం పోర్టల్లో ప్రింటర్లంతా తమ సంస్థ పేర్లను ఎంఎస్ఎంఇలుగా నమోదుచేసుకోవాలనీ, కార్మికులు కూడా తమ పేర్లు విడిగా నమోదు చేసుకోవాలని సూచించారు. జాతీయ పెన్షన్ పథకంలో కూడా పేర్లు నమోదుచేసుకుంటే భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు వస్తాయని సూచించారు. వివిధ కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించుకుంటే వాటిని సద్వినియోగం చేసుకోవ టానికి అవకాశం ఉంటుందన్నారు. పిఎం, ఎస్‌వైఎం, పిఎంఎస్‌బివై, పిఎంజెజెవై, పిఎంజెఎవై వంటి పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలస్యమైన చెల్లింపులు, ఆదాయపు పన్ను సెక్షన్ 43 బి (హెచ్) కోసం ఎంఎస్ఎంఇడి చట్టం 2006 కింద ప్రయోజనాల ను కూడా వినియోగించుకోవచ్చునని వివరించారు. విజయవాడ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయవాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిటిఎస్ మల్లేశ్వరరావు, కార్యదర్శి వి.శ్రీనివాస్ పర్యవేక్షించారు. అధ్యక్షుడు బసవయ్య పెంట్యాల, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, కోశాధికారి ఎస్. శ్రీనివాసరావు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.ఆఫ్సెట్ ప్రింటింగ్, ప్రింటింగ్ రంగంలో ఎదుర్కొంటున్న నిర్వాహకులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించారు. అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరు కాగా,అన్ని జిల్లాల్లో జిల్లా సంఘాలు బలోపేతం కావటం ద్వారా సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని సమావేశంలో తీర్మానించారు. ప్రింటర్స్ నిర్వాహకులు, కార్మికులు ఐక్యంగా పనిచేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించొచ్చునని నాయకులు వివరించారు.

# వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఘన నివాళి



**హైదరాబాద్, జూలై 8 (వార్తాప్రభ) :** బోటిక్ ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ మెన్స్ బోటిక్ షాప్ ప్రొప్రైటర్ కుశాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, డైనమిక్ లీడర్ కీ.శే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం ఘన నివాళులర్పించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుని నాయకులు ప్రసంగించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ స్మరించుకుంటూ ప్రజలందరికి అన్నదమ్ముల వలె అక్క చెల్లెలు వలె ఆదరించిన రాజశేఖర్ రెడ్డి మహోన్నతుడన్నారు. పేదరిక నిర్మూలనకు అనేక విధాల ప్రణాళికలు తయారుచేసి సేవలు చేయడం జరిగిందని కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న రాజశేఖర్ రెడ్డి అందరినీ కలుపుకొని పోవడమే కాకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం అందరికీ తెలిసిన విషయమే. ఈ కార్యక్రమానికి అభిమానులు పెద్దలు , కార్యకర్తలు పాల్గొనడం సంతోషం అని భేరి రామచంద్ర పేర్కొనడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ నేతాజీ నగర్ కాలనీరెడ్డి బోటిక్ ఎన్ ఎన్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు హాజరై దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాయుడు. ,మౌలానా, కెనరసింహ యాదవ్ , బాలరాజ్ సాగర్, భరత్ , శ్రీనివాస్, అశోక్, కిరణ్, అభిమానులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ మార్గదర్శిగా 278 బంగారు కుటుంబాల్లో వెలుగులు

● రెడ్‌క్రాస్ చొరవ ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం ● పారిశ్రామిక సంస్థలు, వ్యాపారవేత్తలు, ఎన్నారైలు పెద్దఎత్తున ముందుకు రావాలి ● బంగారు కుటుంబాలకు మార్గదర్శకులై బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూలై 8 (వార్తాప్రభ) :** పేదరికం సమూల నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ రెడ్‌క్రాస్ ఎన్‌టీఆర్ జిల్లా కమిటీ 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని.. ఈ స్ఫూర్తితో మరిన్ని పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు తదితరులు బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. రాజరాజేశ్వరిపేటకు చెందిన 278 కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల ఉన్నతికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ పత్రాన్ని జిల్లా కమిటీ ఛైర్మన్ డా. జి.సమరం, కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని, . బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు రెడ్‌క్రాస్ స్పందించడం ఎంతో ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ఓ మంచి అడుగు వేసి ఏకంగా 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న రెడ్‌క్రాస్‌కు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బంగారు కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య, అవసరమైన వారికి వైద్య సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్ కృషిచేయనుందని వివరించారు. కెరీర్ పరంగా ఉన్నత స్థానాలు పొందేలా నైపుణ్యాభివృద్ధికి, సుస్థిర ఉపాధి కల్పనకు కూడా సంస్థ చేయూతనిస్తుందన్నారు. రెడ్‌క్రాస్ చొరవ ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని.. ఈ స్ఫూర్తితో మరిన్ని సంస్థలు, వ్యక్తులు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని పేదరిక నిర్మూలన మహా యజ్ఞంలో భాగం కావాలని కోరారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక సచివాలయం పరిధిలోని అన్ని బంగారు కుటుంబాలను లేదంటే ఒక మొత్తం మండలాన్ని కూడా దత్తత తీసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటికే 400 మందికి పైగా మార్గదర్శులు ముందుకొచ్చారని.. పేద కుటుంబాలను మార్గదర్శులు తమ కుటుంబాలుగా భావించి ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు,పేదల పెన్నిధి,విద్యా,వైద్య విధాత దివంగత వైయస్సార్

● మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు

**మార్కాపురం,జూలై 8 (వార్తాప్రభ) :** పేద, బడుగు బలహీన వర్గాల యొక్క ఉన్నతి కోసం అహర్నిశలు పోరాడి రైతులు రైతు కూలీల యొక్క జీవన ప్రమాణాలు పెంచే ప్రయత్నంలో భాగంగా కోట్లాది రూపాయల ఖర్చును సైతం లెక్కచేయకుండా జలయజ్ఞం స్కీం కింద వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి నదీ జలాల మీద ప్రాజెక్టులు కట్టే పథకాలను తెచ్చినటువంటి అపర భగీరథుడు దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు సారధ్యంలో మార్కాపురం గడియార స్తంభం వద్ద ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలతో అలంకరించారు. చిన్నపిల్లల గుండెజబ్బుల నివారణ కోసం ప్రవేశపెట్టినటువంటి పథకం ద్వారా వేలాదిమంది భవిష్యత్తును కాపాడి అటు పిమట ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాదిమందికి ఉచిత వైద్యాన్ని అందించి దైవ సమానుడిగా వారి హృదయంలో నిలిచినటువంటి రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకాలను ఈ సందర్భంగా అన్నా రాంబాబు మననం చేసుకున్నారు.. ఎంతోమందికి రాజకీయ భిక్షను పెట్టి సామాన్యులను సైతం ఊహించని అంత ఎత్తుకు తనతో పాటు తీసుకెళ్లి వివిధ రాజకీయ అధికారిక పదవులలో అలంకరింపజేసినటువంటి వ్యక్తి వైయస్సార్ అని పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ పేదల విద్యాభివృద్ధి కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తీసుకొని వచ్చి ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా తయారుచేసి వివిధ రంగాల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా వారి కుటుంబాల్లో వెలుగులు నింపినటువంటి మహోన్నతుడు ఆయన అని తెలిపారు. ముస్లిం మైనారిటీల యొక్క ఆర్థిక రాజకీయ అసమానతను రూపుమాపే దాంట్లో క్రమంగా వారికి అనేకమందికి బీసీ ఈ వర్గంగా రిజర్వేషన్ల నుంచి విద్యా ఉద్యోగ రంగాలలో వారు ఉన్నతమైనటువంటి స్థానానికి చేరేందుకు



దోహదపడడంతో ఈరోజు అనేకమంది డాక్టర్లుగా ఇంజనీర్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దబడ్డారని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు.. ఆనాడు వైయస్సార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రామరాజ్య పాలన చేశారని వారి యొక్క స్ఫూర్తితో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో నూటికి 99% మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలన్నీ అమలు చేశారని సందర్భంగా పలువురు వక్తలు గుర్తు చేశారు. వైయస్సార్ జయంతి నేటి ఉత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ చిల్లంచర్ల బాలమురళీకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ నారు బాపన్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్, క్రిస్టియన్స్ అధ్యక్షులు అబ్రహం రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ సిరాజ్, డాక్టర్ కనకదుర్గ, సలీం ,చంద్రశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గరపు శేషయ్య, రాష్ట్ర పార్టీ ట్రేడ్ యూనియన్ సహాయ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బట్టగిరి తిరుపతిరెడ్డి, మరియు సుమారు 200 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొని తూర్పు వీధిలో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహం వద్ద కూడా ఘనంగా నివాళులర్పించారు.

# రెడ్ క్రాస్ లో వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి

**కాకినాడ రూరల్,జూలై 8 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం సంతోష్ నగర్ లో గల వృద్ధుల ఆశ్రమం అయిన రెడ్ క్రాస్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి రామశర్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించారు.ఈ సందర్భంగా జమ్మలమడక నాగమణి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించాలని గుర్తు చేశారు. మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు రాజశేఖర్ రెడ్డి అయితే తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజలకు తను ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించాలని తెలిపారు. మరలా రాజన్న రాజ్యం వస్తుందని గుర్తు చేశారు. అనంతరం వైసీపీ నాయకులు అనుసూరి ప్రభాకర్ రావు సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణలు మాట్లాడుతూ అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్ అందించిన ఘనత ఆయనదేనని ఈరోజు ప్రజలు సంతోషంగా ఉన్నారంటే అది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సంక్షేమమని అన్నారు. అలాగే తండ్రికి తగ్గ తనయుడుగా ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేనిని



తండ్రి రెండు అడుగులు వేస్తే తనయుడు మరో నాలుగు అడుగులు ముందుకేసి ప్రజలకు దగ్గరయ్యారని అన్నారు. జమ్మలమడక నాగమణి రామశర్మ దంపతులు వృద్ధులకు అల్పాహారం, భోజనం అందించడం అభినందనీయం అన్నారు. మాజీ మంత్రి వైఎస్సార్ సిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఆదేశాలతో అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొప్పుశెట్టి శివ,గుత్తుల సూర్యప్రకాశరావు, నందిపాటి ఆదినారాయణ, కుసుమ రెడ్డి సిద్ధ శివాజీ,సుభాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లమూడి పంచాయతీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** మండలం కాకర్లమూడి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. అంతరం కాకర్లమూడి గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో పండ్ల తోటలు పెంపకం కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచి పరసా లక్ష్మీ కామేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ 403 గ్రాముల 4 వెండి గిన్నెలు విరాళం



శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ 403 గ్రాముల 4 వెండి గిన్నెలు విరాళం

**పెనుగంచిప్రోలు,జూలై 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కూకటపల్లి,బాలాజి నగర్ వాస్తవ్యులు ఆర్,కృష్ణ,కవిత దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సుమారు 403 గ్రాముల నాలుగు వెండి గిన్నెలు విరాళముగా ఆలయ అధికారులకు మంగళవారం అందజేశారు.వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణ మోహన్, ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనము చేసి శ్రీ స్వామివారి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

# పర్యాటక రంగం అభివృద్ధికై గోదావరి తీరంపై ఏర్పాట్లు



**అమలాపురం,జూలై 8 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికై గోదావరి నది తీరం వెంబడి ఆరు అడ్వెంచర్ టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు పిలవడం జరిగిందని జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు.కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టరు వారి ఛాంబర్ పర్యాటక రంగ అడ్వెంచర్ టూరిజం ఏజెన్సీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించి టెండర్ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గోదావరి తీరం వెంబడి దిండి గ్రామంలో మూడు పాయింట్లు దిండి-అంతర్వేది మధ్య ఒక పాయింట్ను అంతర్వేదిలో ఒక పాయింట్ ఆత్రేయపురంలో మరొక పాయింటును ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ పాయింట్లలో ఏజెన్సీలు వాటర్ యాక్టివిటీ అడ్వెంచర్ కార్యక్రమాల విధివిధానాలపై సమగ్ర ప్రతిపాదనల అంచనా వ్యయాలతో నివేదిక రూపొందించుకొని ఈ నెల 15వ తేదీన హాజరు కావాలని ఆయన ఆదేశించారు. సీ ప్లేన్ బోటింగ్ ఆక్టివిటీ వంటి అడ్వెంచర్ యాక్టివిటీలపై మూడు ఏజెన్సీలు స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. అడ్వెంచర్ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా స్టాండర్డు ఆఫ్ ఆపరేషన్, సెక్యూరిటీ పరంగా తీసుకునే భద్రతా ప్రామాణిక చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా అవసర మైన భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలతో కూడిన, కార్యాచరణ ప్రణాళికలు గూర్చి కూడా నివేదికలను పొందుపరచాలన్నారు. ఫ్రీక్ అవుట్ ఏజెన్సీ దిండిలో మూడు పాయింట్లను ఎంపిక చేసిందన్నారు. ఆత్రేయపురం శివ శంకర వాటర్ స్పోర్ట్స్ వారు ఆత్రేయపురంలో ఒక పాయింట్ను,అంతర్వేది బోటింగ్ వారు ఒక పాయింట్ను ఎంపిక చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీ విశ్వేశ్వరరావు, మూడు కంపెనీల ప్రతినిధులు పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు పవన్ కుమార్ జిల్లా పర్యాటక శాఖ అధికారి అన్వర్, పర్యాటక శాఖ బో టింగ్ అధికారి గంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెడనలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం నాడు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ధర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జి ఉప్పాల రాము వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు వైయస్ ఈ రాష్ట్ర ప్రజలకు చేసిన మేలు గురించి మాట్లాడారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వైయస్ విగ్రహాలకు నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు నాయకులు బందారు ఆనంద ప్రసాద్ కటక ప్రసాద్ బల్ల గంగయ్య బొడ్డు శ్యామల దేవి గరికపాటి రామానాయుడు కొండవీటి నాగబాబు జన్ను నాగమల్లేశ్వరరావు మాదాసు బాబురావు వన్నెం రెడ్డి మహంకాళరావు పలువురు వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచ్లు పట్టణ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

# అతిక్రమించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ ఐ, వెలుగుల సురేష్



**హనుమాన్ జంక్షన్,జూలై 8 (వార్తాప్రభ) :** చట్టాన్ని అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ అన్నారు. మంగళవారం సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసేవారిని, లైసెన్స్ లేకుండా అతిక్రమించి వాహనాలు నడిపే వారికి త్రిబుల్ రైడింగ్ తో వాహనాలు నడిపే 25 మందికి 7,950 రూపాయలు ఫైన్ లు విధించారు. అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాగే హనుమాన్ జంక్షన్ ప్రధాన రహదారుల్లో ఫుట్ పాత్ లు ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన హైస్కూల్ అభివృద్ధి కమిటీ



**హనుమాన్ జంక్షన్,జూలై 8 (వార్తాప్రభ) :** బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి బదిలీ పై వెళ్లిన హెచ్ ఎం తోట వెంకట నాగేశ్వర రావు, మరియు సిబ్బంది బి.భారతిలక్ష్మి, ఎన్.లక్ష్మి నాంచారమ్మ, వి.లక్ష్మీ బాయ్ , జె.ప్రమిల రాణి, జె ఎం శ్రీనివాస్, పామర్తి వెంకటేశ్వర రావు,శారద దుర్గేశ్వరి దేవి, కృష్ణ కుమారి కి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, వీరమాచనేని సత్య ప్రసాద్, మోవ్వా రామారావు,అక్కినేని రాఘవేంద్ర రావు, ఎస్ ఎం సి సభ్యులు ఎం పి పి యరగొర్ల నగేష్, జెడ్ పి టి సి, కొమరవల్లి గంగాభవాని, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు, అలాగే బదిలీ పై వచ్చిన హెచ్ ఎం ఎం.శ్రీనివాస్ రావు, అర్ వి కే ప్రసాద్, డి ఎస్ ఎస్ ప్రభాకర రావు, అన్నపూర్ణ లను కూడా ఘనంగా ఆహ్వానించారు.

# దివి మార్కెట్ యాడ్ డైరెక్టర్లు వీరే..!



**కోడూరు,జూలై 8 (వార్తాప్రభ) :** జరుగువానిపాలెం గ్రామానికి చెందిన జరుగు ఆదినారాయణ, కోడూరు గ్రామానికి చెందిన పిల్లి మల్లేశ్వరి, దింటిమేరక గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ లక్ష్మీ కుమారి, ఉల్లిపాలెం గ్రామానికి చెందిన మంగళగిరి శ్రీనివాసరావు లు డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

# చదువుకున్న కళాశాలకు స్మార్ట్ టి వి వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



**గుంటూరు, జూలై 8 (వార్తాప్రభ) :** స్టానిక టి జె పి యస్ కళాశాల(1975-1978) సంవత్సరం లో చదువుకున్న పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలు విలువ చేసే స్మార్ట్ టి వి బహుకరణ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు.కళాశాల సెక్రటరీ కె వి బ్రహ్మం మాట్లాడుతూ తమకి విద్యా బుద్ధులు నేర్పి జీవితాలలో ఉన్నతస్థితిలో ఉండటానికి పునాదిగా నిలిచిన కళాశాల అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు వెన్నుదన్నుగా ఉంటూ ఈరోజు స్మార్ట్ టి వి వితరణ చేయడం చాలా మంచి విషయం అని తెలియచేశారు.పూర్వ విద్యార్థిని కె నాగ లక్ష్మి మాట్లాడుతూ అసంపూర్ణ జ్ఞానంతో ఉన్నటువంటి మమ్మల్ని సంపూర్ణ జ్ఞానవంతులు చేసి, మంచి ఉపాధి అవకాశాలు వచ్చేవిధంగా మాకు ఈ కళాశాల మంచి అవకాశం ఇచ్చిందని, మేము చదువుకునేటప్పుడు నల్లబల్లని ఉపయోగించేవాళ్ళమని, మారుతున్నటువటి కాలానికి అనుగుణంగా ఈరోజు మేము నేటి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని స్మార్ట్ టి వి ని బహుకరించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ భానుమురళీధర్, పూర్వ విద్యార్థులు యలమంచిలి మురళి,కిలారి కృష్ణారావు, విద్యాసాగర్ రెడ్డి, మధుబాబు, లీలా కృష్ణ, మనోహర్, ప్రసాద్, ఖలీల్, ఖాశీమ్, ఇమామ్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భాగవత పారాయణము..

● మూడు రోజున కొనసాగిన శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు..



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** శ్రీ ద్వారకా సాయి సేవా సమితి, గుడివాడ వారి గురుపౌర్ణమి వేడుకలలో.. మూడో రోజున హనుమాన్ చాలీసా సరస్వతీ కోలాట మండలి మరియు భజన మండలి వారిచే వసుంధర దేవి ఆధ్వర్యంలో భాగవత పారాయణము లక్ష్మీ గారి ఆధ్వర్యంలో జరిగింది. బాబా వారి పూజలు అభిషేకాలు పిమ్మట తీర్థ ప్రసాదములు తర్వాత 150 మందికి అన్నదానము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి, గుడివాడ, ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు మరియు పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రేపు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**జి.కొండూరు,జూలై 8 (వార్తాప్రభ) :** ఈ నెల 10 వ తేదీ గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.జి.కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో 01 ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై 07 జూన్ 2025 నుంచి 22 జూన్ 2025 వరకు 18 వ విడత ఆడిట్ బృందాలు గ్రామాల వారీగా సామాజిక తనిఖీ చేపట్టి ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జూన్ 10 వ తేదీ 10 గంటలకు జరిగే సామాజిక తనిఖీ ప్రజావేదికలో జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో పూర్తి నివేదిక ను తనిఖీ బృందాలు సిద్ధం చేసి ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలియజేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, వెటర్నరీ, పంచాయితీ రాజ్ వంటి పథకాల కింద జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు హాజరు కావలసినదిగా ఎంపీడీవో కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188